# HANNA KRUPA ®

Christian Devotional Monthly Magazine

సంపుటి : 10 సంచిక : 1


ప్రభువగు యెహోవాయే నాకు బలము

THE CONGREGATIONAL CHURCH OF INDIA 1958

## విషయసూచిక


| | | |
|---|---|---|
| జీవనమంతయు... | ఛీఫ్ ఎడిటర్ | 3 |
| క్రీస్తుయేసు సేవ- | బిషప్ గొంది థియోడర్ మార్కు,నంద్యాల | 4 |
| ప్రజాపతి బలియాగం | రెవ.జె.లాజరస్, జమ్మలమడుగు | 6 |
| ఆశపడే ప్రాణాలను....... | సిస్టర్ .సువార్త కేరి, కావలి | 9 |
| చెడ్డ సమరయుడు... | డా॥ కె. దేవిడ్‌లివింగ్‌స్టన్, మార్కాపురం | 10 |
| ఫాదర్ హయ్యర్ | ప్రొ ॥ టి.యస్.వి. ప్రసాదరావు, గుంటూరు | 12 |
| జూలై నెల ప్రశ్నలు | శ్రీ పంతగాని గ్రేషియస్, ఏలూరు | 15 |
| విశ్వాసంలో మరో మెట్టు | కొడవటికంటి | 16 |
| మోసము నుండి .... | రత్నకుమారి హానోకు, ఇబ్రహీంపట్నం | 18 |
| యౌవ్వనుల యెడల... | శ్రీమతి ఎ.నిర్మల మాథ్యూస్, ఒంగోలు | 20 |
| **Discouraged** | **Rudi Lack** | **21** |
| మెరియన్ ఒబేర్...... | రెవ. కె.జె.డబ్ల్యు.జయకుమార్, నెల్లూరు | 22 |
| అచంచల..... | పింగళి పాండు రంగరావు, నెల్లూరు | 23 |
| రెవ. దేవిడ్ డౌని | బ్రదర్ . కిన్నెర రూబెన్, గుంటూరు | 24 |
| యేసు ప్రభువు | బ్రదర్ డి.ఎ.శామ్యూల్ శర్మ, నిడుబ్రోలు | 25 |
| అల్ఫా ఓమెగ...... | బి.ఎ. విజయం, బేస్తవారిపేట | 26 |
| యేసు కథ | కొడవటికంటి | 28 |
| సాక్ష్యము | షేక్ మీరావలి, గుంటూరు | 30 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 31 |



**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ - 51, డోర్ నెం.54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లొపేట, ఒంగోలు-523 001

9866716506


**సంవత్సర కానుక : రూ. 200/-**

**ప్రియపాఠకులారా మీరు పంపే కానుక 500/- మించినప్పుడే ఆన్‌లైన్‌లో వేయండి.**


Editor :

**Rev. Nathaniel R. Kodavatikanti,**
B.Th.,M.A.,M.Phil

Cell : 9908822365

Hon. Editor :

**Rev. K. Vijaya Chandra**

Pastor, Hannahkrupa Memorial Church

Bangalore

Hon. Advisor :

**Yadavalli Prasada Rao**

Pay & Accounts Officer, Warangal

Patrons :

**Dr. Y.S. Purushotham Reddy**

Superintendent, Sri Rajareddy Hospital

Pulivendula

**Bishop.Rev. Dr. M.S. Santhavardhan**

Director, Good News Messengers, Guntur

**Dr. Pikkili Hussenaiah**

Sri Parvathi Nursing Home, Besthavaripeta


**ఆన్‌లైన్ అకౌంట్ నెం. : 10957294362**

**బ్రాంచి నెం. : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

**అకౌంట్ హోల్డర్ : కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి, క్లొపేట, ఒంగోలు సెల్ : 9866716506**

# జీవనమంతయు...



ఈ లోకములో సుఖముగా అనుభవించుటకు సమస్తమును మనకు ధారాళముగా దయచేయు దేవుని యందు నమ్మిక యుంచుడని పౌలుగారు, **(1తిమోతి 6:7)** లో చెప్పియున్నాడు.

ఆయన మనకు సమస్తమును ధారాళముగా అనుగ్రహిస్తాడు. ఈ లోకమును దేవుడు కొన్ని సూత్రముల ప్రకారం నడిపిస్తున్నాడు. కదా! "మనము ఈ లోకములో ఏది పొందాలనినా?" కొన్ని నియమములు పాటించాలి. భూమిలో విత్తనం పెట్టి దేవున్ని ప్రార్థించాలి. ఆయన ఆకాశ వర్షము కురిపించి మనం పెట్టిన విత్తనాలకు వేలాది విత్తనాలుగా మనకు ఇస్తున్నాడు. మనం విత్తనాలు నేలలో పెట్టకుంటే? మనకు ఏది అనుగ్రహించాడు.

దేవుని చట్టప్రకారం ఇవ్వండి – మీకు ఇవ్వ బడుతుంది. మనం ఎంత ఇస్తున్నాము. "దశమభాగము, కృతజ్ఞతార్పణలు, ప్రథమఫలాలు దేవుని మందిరానికి" సంబంధించినవి.

నీవు పరిపూర్ణుడగుటకు కోరిన యెడల – నీకు పరలోకమందే ఆస్థి ఉంచాలి. పరలోకములో ఆస్థి ఎలా డిపాజిట్ – చెయ్యగలము? అంటే – అది బీదలకు, మన తోటి వారికి, మనకంటే తక్కువ స్థితిలో ఉన్నవారికి – ఇవ్వటం ద్వారానే కదా! మన దగ్గరకి సహాయము కొరకు వచ్చేవారు, మనల్ని యోచించేవారు. మనం – మన ధనములో (పారిన్) పరలోకములో డిపాజిట్ చెయ్యటానికి సహాయపడే కొరియర్స్ అన్నమాట. దేవుని వాక్యమంతా విశ్వాసజీవితమే కదా!

మనం పెట్టే విత్తనం సరియైన భూమిలోనే, అంటే విత్తనం మొలక ఎత్తుటకు పనికి వచ్చే భూమి అయి యుండాలి. మన చుట్టము అని, లేక ఇతనికి సహాయం చేస్తే ముందుముందుకు మనకు పనికి వస్తాడనో ఇచ్చేది కాదు.

హైదరాబాదులోని బ్రదర్. డానియేలు పిళ్ళై గారి ద్వారా హైదరాబాదులోని హిమయత్ నగర్‌లోని అపోస్థులుడు బి.వి. ఎబినేజరుగారు, నేను పరిచయమైనప్పటి నుండి నెలనెల అయిదు వందలు చందా "మని" ఆర్డరు చేస్తున్నారు.

"డానియేల్ పిళ్లై గారి అత్తగారు హాస్పిటల్‌లో ఉంటే ఎబినేజరుగారు వెళ్ళి ప్రార్థన చేసి పదిహేను వేలు ఇచ్చి" వచ్చారు. ఎబినేజరుగారికి విదేశ సహాయం ఏమి లేదు. ఇంత మందికి ఆయన ఎలా సహాయపడుతున్నారు. అని నేను అంటే "ఇతరులకు సహాయం చేసేవారికి దేవుని సహాయం ఎల్లప్పుడు" ఉంటుంది. అని రెండవ కుమారుడు ఇమ్మానియేలు అన్నాడు. నిజమేకదా!

గుంటూరులో బిషప్ శాంతవర్ధన్‌గారు చాల కాలం క్రితం ఓ పుస్తకం వ్రాశారు. ఆయన ఉద్యోగ్యం చేసే రోజుల్లో కడుపులో నొప్పికి కుగ్లర్ హాస్పిటలో ఆపరేషన్ అయింది. జీతాలు సరిగా ఇవ్వటం లేదు. "హాస్పిటల్ బిల్లు నలపై ఒక వెయ్యి" వేశారు.

ఎవరో వచ్చి కొంత డబ్బు ఇచ్చి వెళ్ళారు. ఆ రోజే విశాఖపట్టణం నుండి టి.కె. మహంతిగారు లేటర్ వ్రాసి – విశాఖలో అన్యజనంగములో నుండి ప్రభువును అంగీకరించిన ఓ విశ్వాసి హాస్పిటల్‌లో ఉన్నాడు. కనుక ఏమైనా అతనికి సహాయం చేయమన్నాడు. వెంటనే తన దగ్గర ఉన్న డబ్బు పంపించి వేశాడు. "హాస్పిటల్ మెడికల్ సూపర్‌మెంటుగారికి కట్టవలసిన నాలుగు వేల రూపాయలు బిల్లులో నెలకు రెండువందలు వాయిద ప్రకారంగా చెల్లించెందుకు" అనుమతి ఇచ్చారు. మొదటి వాయిద రెండువందలు కట్టి ఇంటికి వచ్చి రెండవ నెలలో వాయిద కట్టటానికి హాస్పిటల్‌కు వెళ్ళితే, మీ బిల్లు మొత్తం ఎవరో చెల్లించివేశారు. కనుక మీరింక బాకిలేరు అన్నారు. ఈ రోజు వరకు ఆ బాకి చెల్లించినవారేవరో తెలియదు.

**(సశేషం)**

# క్రీస్తు యేసు సేవలో నా అనుభవాలు 12

బిషప్. గొంది థియోడర్ మార్కు, నంద్యాల

**25. చిన్నయ్యా అన్నం తిన్నావా? ఏంతిన్నావు?**

మా స్వగ్రామం ముత్యాలపాడు. S.P.G. mission వారు ఒక మంచి ఆలయం కట్టించారు. మిషనెరి దొరగారికి పెద్దబంగళా ఉంది, అక్కడ గురువుగారు, ఉపదేశి, సంఘ ఉపాధ్యాయులు మాత్రమే కాక అయిదవ తరగతి వరకు ఒక బోర్డింగ్ స్కూలు కూడ ఉండెను. నేనిక్కడ 5వ తరగతి వరకు చదివి S.P.G. ఇంగ్లీషు స్కూలు నంద్యాలలో 1927వ సంవత్సరం మార్చి నెలలో పబ్లిక్ పరీక్ష వ్రాసి మా ఇంటికి రాగానే 1-5-1927 తేది మాగ్రామానికి ఆరు మైళ్ళ దూరములో నున్న మద్దూరు గ్రామంకు చిన్న అయ్యవారు Asst. టీచర్‌గా పని చేయుటకు కమిటివారు నియమించారు. అక్కడ ఉన్న పెద్దఅయ్యవారు మాకు బాగా పరిచితులు. 30-4-27న ఉపదేశి గారు నన్ను మద్దూరుకు తీసికొనివచ్చి అక్కడనున్న పెద్ద అయ్యవారుకు అప్పగించి పోయినారు. నాకు గ్రామముల అనుభవము ఏమిలేదు. పెద్దయ్య ఇంటిలో అన్నం తిని పగలంతా బడిలో చదువు చెప్పి రాత్రి బడిలోనే నిద్రించే వాడిని. నేను వెళ్ళిన కొన్నిదినాలకు పిల్లలు ఎక్కువ మంది రావడము బడిపని బాగా జరుపుచున్నందున గ్రామస్తులు చూస్తూ ఉండేవారు. కొందరు పెద్దలు యౌవనస్థులు పరిచయమైరి. వయస్సులో చాలా చిన్నవాడనైనను అందరు నన్ను చిన్నయ్య అని పిలిచేవారు. గౌరవంగా మాట్లాడేవారు. పెద్దయ్య ముత్యాలపాడు మా ఏరియా Head Quarters. రెండు దినాలయింది రాలేదు. ఎందుకో అయ్యవారమ్మ నన్ను అన్నం తినమని పిలువలేదు. నేను అన్నం పెట్టమని అడుగలేదు. ఆ రెండు దినాలు గ్రామ అంగడిలో దొరికే పప్పులు బొరుగులు తిని నీళ్ళు త్రాగేవాని ఈ సంగతి ఎవరితో చెప్పలేదు. 1914 - 18 జరిగిన మొదటి యుద్ధములో సిపాయిగా యుండి రిటైరయిన ఒక సంఘస్తుడు నాముఖంచూచి "చిన్నయ్యా నీవు అన్నం తిన్నావా? ఏం తిన్నావు?'' అన్నాడు. అప్పటికి సాయంకాలమైంది. పెద్దయ్యా ఇంకా ఏం తినలేదన్నాను. "వెంటనే అయ్యవారమ్మను అమ్మా ఏం చిన్నయ్య అన్నం తినలేదన్నాడు" అన్నాడు. అయ్యవారమ్మ ఏమో రెండు దినాలనుండి చిన్నయ్య మా ఇంటికి రాలేదన్నది. "అప్పుడే ఆయన తన ఇంటికి తీసుకొనిపోయి అన్నం, పప్పు, పచ్చడి, మజ్జిగా ఇచ్చి నన్ను తృప్తిగా తినబెట్టి చిన్నయ్య నీవు ఇక్కడే అన్నం తింటూ ఉండండి" అన్నారు. ఈ లోగా మా అమ్మకు ఈ విషయం ఎట్లో తెలిసింది. రెండు దినాలకు సరిపోయే అన్నము, పప్పు, ఊరగాయ తెచ్చింది. ఈలోగా పెద్దయ్యావారు వచ్చి చాలా విచారపడిరి, గాని సంఘస్థులందరు అప్పటినుండి అందరు ఒక్కొక్కరు ఒక్కొక్క దినం అన్నం పెట్టి సుమారు నలపై దినాలు ఎంతో సంతోషంతో నన్ను పోషించిరి. పనివాడు తన ఆహారముకు పాత్రుడు.

**26. మీసేవా ఫలితం నేను చూచాను.**

ఆదినం పునరుత్థాన పండుగదినం. ఖమ్మంలో st. Mary's Church అను పెద్ద ఆలయమున్నది. అక్కడ ఐర్లాండు నుండి వచ్చి Rev. Mrs. Jackson అను మిషనెరీ దంపతులు చాలా ఏండ్లు పాటుపడి మంచి సేవ చేసినారు. అది జిల్లా Head Quarters కాబట్టి అప్పుడప్పుడు సాయంకాలంన `జాక్సన్ దొరగారు ఇంగ్లీషులో ఆరాధన జరిపి ఇంగ్లీషు భాషలోనే ప్రసంగం చేస్తారు. పునరుత్థాన దినమైనందున ఆ సాయంకాలం ఇగ్లీంషు ఆరాధన జరిపి సుమారు ఏడు గంటలకు తమ బంగ్లకు వెళ్ళుచుండిరి. నేను మొదటి దినం శనివారం గ్రామాల్లో ఆరాధనలు జరుపుటకు వెళ్ళి ఆదివారం పగలు కొన్ని గ్రామాల్లో ఆరాధన జరిపి సాయంకాలము ఇంటికి వెళ్ళేటప్పుడు – నేను, దొరగారు చర్చి దగ్గర కలిసికొన్నాము. నన్ను చూచిన వెంటనే దొరగారు ముందుకు వచ్చి వంగి నన్ను తన చేతుల్తో కౌగలించికొన్నారు వారేమో ఎత్తుగా ఆరు అడుగులకు పైగా ఉంటారు. నేను కొంచెం పొట్టివాన్ని వారితో నేను తలఎత్తి మాట్లాడాల. వారు ఒక అంగ వేస్తే

నేను రెండు అంగలు వేయాలి. అంతటి పొడవటివారు. వారు నన్ను కౌగలించుకొని Mr. Mark I See the fruits of your labours. Never the even half ful. But today the church was full, I am happy, God continue to bless your toil. నేను ఎంతో వినయంతో విని దేవునికి స్తోత్రములు చెల్లించినాను. khammam పెద్ద పట్టణం ప్రతి వీధికి వెళ్ళి మారు మూలలో నున్న సభికులను దర్శించుచుండుట వల్లనే ఇంత మంది రాగల్గిరి. ఇదంత మీ సేవా ఫలితము అని అన్నారు.

**27. అయ్యా అందరు కలసి ఆరాధించుతాము నాకెంతో సంతోషదాయకం.**

ఆదినం మంచి శుక్రవారం క్రైస్తవులకందరికి ప్రాముఖ్య దినం. మానవజాతి రక్షణార్థము. జగద్రక్షకుడైన యేసుప్రభులవారు తన అమూల్యమైన రక్తము చిందించి శిలువ మీద తన ప్రాణమును పెట్టిన జ్ఞాపకార్థదినం. మధ్యాహ్నం పన్నెండు నుండి మూడుగంటల వరకు సూర్యుడు తన కాంతిని ప్రకాశింపచేయక యావత్ప్రపంచమును చిమ్మ చీకటిలో ముంచిన గడియలు, ఉపవాసములతోను ప్రార్థనలతోను గడిపే గడియలు.

కాకనూరు గ్రామంలో సి.యస్.ఐ. యస్.పి.జి. వారు రెడు సంఘములకు చెందిన సంఘ సభ్యులున్నను, భేదాలు లేవీయు పాటింపక సి.యస్.ఐ. చెందిన నేనును యస్.పి.జి. చెందిన సంఘ ఉపాధ్యాయులు కీ॥శే॥ ఎల్. మార్కన్నగారు కలిసి ఆరాధనలు సంఘస్తులతో ఆలయమంతయు నిండిపోయినది. సిలువ శ్రమల కీర్తనలన్నియు పాడి యేసుప్రభువులవారు సిలువ మీద పలికిన యేడు వాక్యముల మీద ధ్యానములు సలిపి ప్రార్థనంతయు ముగించితిమి. ఆలయము వెనుక రెవ. T.P. Rumsey S.P.G. Mission కు చెందిన గురువులవారు ఆరాధన ముగింపు అయ్యే వరకు ఆలయం వెనుక కూర్చుండి ఆరాధన ముగియగానే, ఆలయం దగ్గరకు రాగా అందరు ఎంతో సంతోషించి వారికి వందనములు చేయగా వారు సంతోషంతో లోపలికి వచ్చి మీరందరు కలిసి ఆరాధించడము చూచి నేను చాలా సంతోషించినాను. ఈ దినం అనేక చోట్ల వేరు వేరు ఆరాధనలు జరిగినవి. గాని ఇక్కడ రెండు సంఘముల వారుండియు కలిసి ఆరాధించినారు. ఇది మంచి విషయమన్నారు. అంతకు ముందు కొందరు యస్.పి.జి.కి చెందిన సభికులు నంద్యాలకు వెళ్ళి యస్.పి.జి. వారికి శుక్రవారం నాడు ప్రత్యేక ఆరాధన జరుపుటకు రండని రెవ. Rumsey దొరగారిని అడుగగా వారు ఒప్పుకొని శుక్రవారం మూడు గంటల ఆరాధన జరుపుటకు కారులో కాకనూరుకురాగా ఆరాధన జరుగుట చూచి కారును కొంచెము దూరములో ఆపి ఆలయమునకు వెనుక కూర్చుండిరి. మరియు నంద్యాల ఏరియా అంతటిలో సి.యస్.ఐ. యస్.పి.జి. వారున్నచోట వేరు వేరు ఆరాధనలు జరుగుటకు ఏర్పాటు చేయబడినది. గాని కాకనూరు ఒక్కచోటనే సి.యస్.ఐ. యస్.పి.జి. వారికి ఒకే ఆరాధన జరుగుచుండినవి. దేవునికి స్తోత్రం!

**28. తియడోర్ రమ్ము, నేను నీ కొరకు ప్రార్థించి ఆశీర్వదించెదను.**

1927 సంవత్సరం జూన్ మొదటి తారీఖు నా జీవితములో నేను మరువరాని దినము. సంఘ ఉపాధ్యాయులు బోధకుని చిన్న అయ్యవార్లు (First teachers) ఆ దినం మధ్యాహ్నం లోపల ముత్యాలపాడు చేరుకున్నారు. అందరికి Categist గ్రామ సంఘంలో మంచి సేవచేసిన పగడాల మార్కయ్య గారు జీవితములు పంచుతారు. ఆదినాల్లో బస్సులు లేనందున అందరు నడిచి రావలసిందే ప్రతి ఒక్కరికి గొడుగు చెప్పులు అవసరము.

నేను 1-5-1927లో Asst. టీచర్‌గా మద్దూరు గ్రామములో సేవచేయుటకు నియమింపబడి యుంటిని, సుమారు పది కిలోమీటర్లు నడిచి ముత్యాలపాడు చేరుకున్నాను. అది నా స్వగ్రామము. మొదట జీతము వచ్చిన వెంటనే ఒక గొడుగు, ఒక జత చెప్పులు కొనాలని అనుకున్నాను. నా జీతము రూ. పన్నెండు రూపాయలు. ఒక అణాచొప్పున కానుకగా పట్టుకొని Paysheetలో సంతకము చేయించుకొని మార్కయ్యగారు రూ. పందకొండు రూపాయలు నాల్గు అణాలు నా చేతికి ఇచ్చిరి.

**(సశేషం)**

సీరియల్

# ప్రజాపతి బలియాగం

12

రెవ. జె. లాజరస్ , జమ్మలమడుగు

**యేసు పాడెముట్టగా చనిపోయిన వాడు బ్రతికెను :-**

యేసు ప్రభువు ఒక ఊరికి వెళ్ళుచుండగా శిష్యులు, బహుజన సమూహమును ఆయనతో కూడా వెళ్ళుచుండిరి. ఆ ఊరి గవిని యొద్దకు వచ్చినప్పుడు "చనిపోయిన ఒక యవనస్తుని బయటకు మోసుకొని పోతున్నారు" అతని తల్లికి అతడొక్కడే కుమారుడు, ఆమె విధవరాలు. ఆ ఊరిజనులు అనేకులు ఆమెతో కూడా ఉన్నారు. ప్రభువు ఆమెను చూచి ఆమెయందు కనికరపడి యేడువవద్దని ఆమెతో చెప్పి దగ్గరకు వచ్చి పాడెను ముట్టగా మోయుచున్న వారు నిలిచిరి. యేసు చిన్నవాడా లెమ్మని నీతో చెప్పుచున్నాననగా వాడు లేచి కూర్చొండి మాటలాడ సాగెను. యేసు అతనిని అతని తల్లికి అప్పగించెను. అందరూ భయక్రాంతులై మనలో గొప్ప ప్రవక్త బయలుదేరి యున్నాడనియు దేవుడు తన ప్రజలకు దర్శనమనుగ్రహించి యున్నాడని మహిమ పరిచిరి. **లూకా 7 : 11 - 16.**

**సమాధి చేయబడిన వాడిని బ్రతికించుట :-**

యేసు వచ్చి అదివరకే అతడు నాలుగు దినములు సమాధిలో నుండెనని తెలిసికొనెను. యూదులలో అనేకులు మార్త, మరియల సోదరుని గూర్చి ఓదార్చుటకై వారి యొద్దకు వచ్చియుండిరి. మార్త యేసుతో ప్రభువా! నీ విక్కడ యుండిన యెడల నా సహోదరుడు చావకుండును. ఇప్పుడైనను నీవు దేవుని ఏమడిగినను అనుగ్రహించునని ఎరుగుదువనెను. యేసు నీ సహోదరుడు మరల జీవించునని ఆమెతో అనగా. ఆమె ఆయనతో అంత్యదినమున పునర్థన మందు లేచునని ఎరుగుదుననెను.

''యేసు పునర్థనమును, జీవమును నేనే నాయందు నమ్మకముంచు వాడు చనిపోయినను బ్రతుకును. బ్రతికి నాయందు నమ్మకముంచు ప్రతి వాడును ఎన్నటికి చనిపోడు. ఈ మాట నమ్ముచున్నావా?" అని ఆమెనడిగెను.

"ఆమె అవును ప్రభువా! నీవు లోకమునకు రావలసిన దేవుని కుమారుడవైన క్రీస్తువని నమ్ముచున్నానని" ఆయనతో చెప్పెను. అంతట మరియ యేసు ఉన్న చోటికి వచ్చి ఆయనను చూచి ఆయన పాదాల మీద పడి ప్రభువా నీవిక్కడ యుండిన యెడల నా సహోదరుడు చావకుండు ననెను. ఆమె ఏడ్చుటయు, ఆమెతో వచ్చిన యూదులు ఏడ్చుటయు యేసు చూచి కలవరపడి ఆత్మలో మూలుగుచూ అతనినెక్కడ ఉంచితిరని అడుగగా. ప్రభువా! వచ్చి చూడుమని ఆయనతో చెప్పిరి. యేసు కన్నీళ్ళు విడిచెను. యేసు తనలో మూలుగుచు సమాధి యొద్దకు వచ్చెను. అది యొక గుహ, దాని మీదయొక రాయి పెట్టియుండిరి. యేసు రాయి తీసివేయుడని చెప్పగా! సహోదరియైన మార్త ప్రభువా అతడు చనిపోయి నాలుగు దినములైనది. కనుక ఇప్పటికి వాసన కొట్టునని ఆయనతో చెప్పెను. అందుకు "యేసు నీవు నమ్మిన యెడల దేవుని మహిమను చూతువని నేను నీతో చెప్పలేదా!" అని ఆమెతో అనెను. అంతటవారు ఆ రాయి తీసివేసిరి. యేసు కన్నులు పైకెత్తి – తండ్రి నీవు నామనవి వినినందుకు, నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. నీవు ఎల్లప్పుడును నా మనవి వినుచున్నావని నేనెరుగుదును. కాని, నీవు నన్ను పంపితివని చుట్టు నిలిచియున్న జన సమూహము నమ్మునట్లు వారి నిమిత్తమై ఈ మాట చెప్పితిననెను. యేసు ఆలాగు చెప్పి లాజరు బయటికి రమ్మని **"బిగ్గరగా చెప్పగా"** చనిపోయిన వాడు కాళ్ళు, చేతులు ప్రేత వస్త్రములతో కట్టబడినవాడై వెలుపలికి వచ్చెను. అతని ముఖమున రుమాలు కట్టబడి యుండెను. అంతట యేసు మీరు అతని కట్లు విప్పి పోనీయుడని వారితో చెప్పెను. కాబట్టి మరియ, మార్తాల యొద్దకు వచ్చి ఆయన చేసిన కార్యములను చూచిన యూదులలో అనేకులు ఆయనయందు నమ్మకముంచిరి. **యోహాను 11 : 17.** తాను విశ్వసించి నీ దేవుని ఎదుట అనగా మృతులను సజీవులుగా చేయువాడను. లేనివాటిని ఉన్నట్టుగానే పిలుచు వాడునైన దేవుని ఎదుట మనకందరికి తండ్రియై ఉన్నాడు. **రోమా 4 : 17.**

"ప్రభువా! తరతరముల నుండి మాకు నివాస్థలము నీవే పర్వతములు పుట్టక మునుపు భూమిలోకమును నీవు పుట్టింపక మునుపు యుగయుగములు నీవే దేవుడవు" నీవు మనుష్యులను మంటికి మార్చుచున్నావు. నరులారా,

తిరిగిరండని నీవు సెలవిచ్చుచున్నావు **కీర్తన 90 1 :3**.

**పైకార్యములను గమనించిన**

1. "చావుకు సిద్ధముగానుండు" వాడు.

2. చనిపోయి మోసుకొనిపోబడుచున్నవాడు. మాటతో చేయిపట్టి లేపినాడు. చనిపోయిన వాని పిలిచాడు. ప్రభువు అన్ని అధికారములు కలిగి యున్నాడు.

**యేసు క్రీస్తు యొక్క బలియాగము :-**

**"వేదములందలి సాక్ష్యము రక్తము చిందించకుండ మోక్షము లేదు"**

పాపముల పరిహార్థాము రక్త ప్రోక్షణ అవశ్యం అని వేదములు ఘోషించుచున్నవి. క్రూర హింస, హత్య కాదు. ఇందులో దైవ ప్రేమ ఉన్నది. దయచేసి ఈ క్రింది వాస్తములను ప్రశాంతముగా పరిశీలించుము.

యజ్ఞకర్మ ప్రాముఖ్యమని వేదములు తెలుపుచున్నవి.

| | |
|---|---|
| "యజ్ఞోవై – భువనస్వ నాభిః" | (లోకమునకు యజ్ఞము ముఖ్యాదారం) |
| (ఋగ్వేదము 1 : 164 ;25) | (నాభివంటిది) |
| "యజ్ఞే సర్వం ప్రతిష్టితం ః" | (యజ్ఞేమే సర్వమునను గ్రహించును.) |
| "యజ్ఞోవై – సుకర్మానౌ ః" | యజ్ఞమే సుకరముగ తరింప |
| (ఋగ్వేద బ్రాహ్మణము 1 : 3:13) | చేసెడినావ |
| "ఋతస్వన ః పథానయతి | |
| విశ్వాని దురితా | యజ్ఞమను మార్గము గుండ సర్వ |
| (ఋగ్వేదము 103 : 1 : 6) | పాపముల నుండి తొలగించి |
| "శు" యజమాన ః పశు ః | సురక్షితముగా దోడ్కొని పొమ్ము. |
| యజమానమేవ సువర్గం | యజ్ఞము చేయువాడే యజ్ఞపశువు ః |
| " లోకం గమయతి " | కాబట్టి యజ్ఞము చేయువాడే |
| (త్రై త్తరీయ బ్రాహ్మనము బంగాళ పత్రము) | సర్వమేగును. |

**మహాయజ్ఞ విశేషము**

| | |
|---|---|
| శ్లో॥ నకర్మణా మనుష్యానైర్న | స్నానము, సంధ్య, యాత్రలు, ధాన |
| దానై స్తపసా పివా కైవల్యం | ధర్మా దులవలన పాపపరిహారమై |
| లభతే మర్త్య ః (శివగీత) | పుణ్యము రాదు ః |
| "యజ్ఞక్షపిత కల్మషాః" | యజ్ఞముచే పాపములు |
| (భగవద్గీత 4 : 30) | నశింపచేయబడిన వారు. |
| శ్లో॥ సర్వపాప పరిహారో | సమస్త పాపములు |
| రక్త ప్రోక్షణ మవశ్యం | పరిహరింపబడుటకు |
| తద్ రక్తం పరమాత్మేన | రక్తము అవసరము |
| పున్యదాన బలియాగం | ఆరక్తము పరమాత్ముడు తనను |
| (తాండియ మహా బ్రాహ్మణము సామవేదము) | తానే బలిగా అర్పించుట వలననైనది. |

**(సశేషం)**

శిక్షణ పొందండి ! దైవజనులు శ్రీ గుళ్ళపల్లి మోజెస్ చౌదరిగారి శిష్యులనుగా చేయండి!!

# మరనాత వేద పాఠశాల - విశాఖ

**మరనాత విశ్వాస సమాజపు పరిచర్య**

'దైవసేవ-దేశసేవ తత్పరులైన యువతకు అద్భుత అవకాశం'

**'వారు..వినని వానిని ఎట్లు విశ్వసించుదురు?**
**ప్రకటించువాడు లేకుండ వారెట్లు విందురు?'**
**రోమా 10:14**

జన్మ, కర్మ పాప బంధితులు, బానిసలైన మానవాళికి యేసుక్రీస్తు యొక్క అవతారంలో విముక్తి లభ్యమైనది. ఈ గొప్ప సువార్తను ప్రజలు విశ్వసించి, పాప విమోచన, ఆత్మ రక్షణ పొందాలంటే ఈ శుభవార్తను తెలుగునాట చాటించే వారుండాలి. అందుకు సుశిక్షితులైన యువత కావాలి! లేవాలి!!

ఇటువంటి దైవసేవ చేయాలనే ఆశ, దేవుడు పిలిచాడనే నిశ్చయత మరియు ఆయన పనిపట్ల సమర్పణ గలవారికి వాక్య, సేవా తర్ఫీదు నివ్వాలనే దర్శనంతో 'మరనాత వేద పాఠశాల' 25 సంవత్సరాల క్రితం దైవదాసులు శ్రీ గుళ్ళపల్లి మోజెస్ చౌదరి గారిచే స్థాపించబడింది.

**నిర్వహించు కోర్సు :** 1) Diploma in Biblical Studies (D.B.S) రెండు సంవత్సరములు (4సెమిస్టర్లు)

2) Bachelor of Theology (B.Th) మూడు సంవత్సరములు (6సెమిస్టర్లు)

**అర్హతలు :-** రక్షణానుభవము, సేవార్థమైన దేవుని పిలుపు, సమర్పణ, 18సం॥ పైన వయస్సు గలవారు

**వాక్యతర్ఫీదు పొందనాసక్తి గలవారు అప్లికేషన్ నిమిత్తము రూ. 50/- లు పంపి, పొంది, పూర్తిచేసి వెంటనే పంపించవలెను.**

**భోజనము, వసతి : ఉచితం; బోధనా భాష : తెలుగు**

**స్త్రీలకు ప్రత్యేక వసతి**

## ప్రత్యేకతలు

విద్యార్హతలు, వాక్యపరిజ్ఞానము, స్వదేశి, విదేశీ సేవానుభవం కల్గిన అధ్యాపకబృందం, వ్యక్తిగతశ్రద్ధ, క్రమశిక్షణ, సిద్ధాంత, ఆచరణాత్మక సబ్జక్టుల సమన్వయము

**ఏప్రియల్ 12 నుండి మే 21 వరకు 6 వారముల పాటు వేసవి తరగతులు కూడా నిర్వహించబడును.**



**అప్లికేషన్ చేరవలసిన ఆఖరు తేది : 2010 జూన్ 10**


వివరములకు :
రెవ. **శిరిపురపు సైలస్ ప్రకాష్** M.Com., M.Div. (U.S.A), డైరెక్టర్
మరనాత వేద పాఠశాల, ఎ.ఎస్.ఆర్. నగర్, సీతమ్మధార, విశాఖపట్నం-530013
సెల్ : 9848124651, 9949277334, 0891 - 2793296, 2504847

**సాక్ష్యము**

# ఆశపడే ప్రాణాలను తృప్తిపరచిన దేవుడు

**సువార్తకేరీ.** క్రిష్టియన్ పేట. కావలి.

నాకు యస్.టిచర్‌గా గవర్నమెంట్‌లో జాబ్ వచ్చాక ప్రతి దినం నా సిట్లో కూర్చుని నా దేవాతి దేవునికి కృతజ్ఞత స్తుతులు చెల్లించుకొనే దానను.

చలంచర్లలో జాబ్ రాకముందు ఈదూరు హైస్కూల్‌లో ఆరు నెలలు చేశాను. కావలి మా నేటివ్ ప్లేస్ కనుక నేనే అప్లికేషన్ పెట్టుకున్నాను. అప్పట్లో న్యూ ఎలిమెంటరీ స్కూల్స్ కొన్ని వోపెన్ చేసినందు వలన నాకు ఆ చలంచర్లలో జాబ్ దొరికింది. క్రొత్తలో ఇన్స్‌పెక్షన్ అంటే భయం వేసేది. పదకొండు రికార్డ్సుమెంటేన్ చేయాలి. ఇన్స్‌పెక్షన్ దినం రానేవచ్చింది. ఎన్నో సార్లు ప్రార్థన చేసుకొన్నాను. రికార్డ్సు అన్ని టేబుల్ మీద పెట్టుకొని ప్రార్థనలు, యాచనలు చాలాచాలా చేశాను. జీప్‌లో ఇన్స్‌పెక్టర్ వచ్చారు. ఎదురు వెళ్ళి నమస్తే చెప్పి, రీసివ్ చేసుకున్నాను. అంత అద్భుత ఆశ్చర్యకార్యం దేవుడు నా పట్ల చేశాడంటే. సర్‌కి జలుబు, దగ్గు, గొంతు నొప్పి వలన గొంతు పూర్తిగా పూడుకుపోయింది. ఆయన నన్నే మూడు, నాలుగు, అయిదు క్లాసెస్‌కి కొన్ని డిక్టేషన్ వర్డ్సు కొన్ని మ్యాథ్స్ ఇవ్వమని సైగచేశాడు. అయిదు క్లాస్ వాళ్ళకు పది పదాలు ఇంగ్లీషులో ఇవ్వమని చెప్పారు. అందరు పిల్లలు దేవుని మహాకృపవలన ఒకటి, రెండు తప్పులు మాత్రమే వ్రాశారు. అని బుక్స్ సర్‌కి చూపెట్టాను. టేబుల్ మీద ఉన్న రికార్డ్సు, కాపీ రైటింగ్ బుక్స్, తెలుగు చూచిరాత పుస్తకాలు అన్ని తీరికగా చూచి ఏమీ మాట్లాడకుండా "ఇన్స్‌పెక్టర్" బుక్‌లో మంచి పదం వ్రాసి, అమ్మా మీరు ఎక్కడన్నా దీనికి ముందు "ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో జాబ్ చేశారా?" అని నేను చెప్పక ముందే అడిగారు. అవును సర్ St Ann's అయిదు సంవత్సరాలు జాబ్ చేశాను అని చెప్పాను. సర్ చాలా మెచ్చుకొని వెళ్ళిపోయారు. "ఇన్స్‌పెక్టర్" వెళ్ళాక. "నిజంగా నా ప్రార్థనా ఆయన ఆలకించి నందుకు వేలాది స్తుతి స్తోత్రములు" చెల్లించాను. ఇక తరువాత ఎన్నో "ఇన్స్‌పెక్షన్" జరిగినా భయపడలేదు. అది నా మొట్టమొదటి అనుభవం ఎప్పుడు మర్చిపోలేను. నా దేవాతి దేవుడు నాకు చేసిన సహాయాన్ని కూడా మర్చిపోలేను. దేవునికి స్తోత్రము.

**(సశేషం)**




## ఎస్.యం.ఎస్. (వాయిస్/టెక్ట్స్) పరిచర్య




**ఎవరైనా ప్రతిరోజు దేవుని వాక్యము (టెక్ట్స్) ఉచితంగా పొందగోరినచో లేదా మీ ప్రియులకు పంప గోరినచో**

**9177265584 ( days )**

**నెంబరును సంప్రదించగలరు.**

ప్రతిరోజు 'హన్నాకృప' పాఠకులకు, శ్రేయోభి లాషులకు, మిత్రులకు దేవుని వాక్యము SMS చేయుటకు సహకారము అందించుచున్న వారందరికి వందనములు. ఈ పరిచర్య ద్వారా ఎంతోమంది ఆత్మీయ మేలులు పొందుచున్నందుకు దేవునికి స్తోత్రములు

కుర్చీ చెప్పిన చర్చీ కథలు. 4

# చెడ్డ సమరయుడు

కాలింగ్ బెల్ మ్రోగింది. "డాడీ! మీ కోసం ఎవరో వచ్చారు!" అంది మా పాప.

షేవింగ్ చేసుకుంటున్న నేను కించిత్ యోచనలో పడ్డాను. "ఇంత ప్రొద్దునే ఎవరై ఉంటారబ్బా! బహుశా పోయిన ఆదివారం వచ్చిన మందిరం తాలూకూ పెద్దలేమో? నేను, నా కుటుంబము వారి మందిరానికే రావాలంటూ మరో మారు పునరుద్ఘాటన చేసి వెళ్ళేందుకు వచ్చేరేమో?!" వారిని హాల్లో కూర్చోమని మా పాపతో చెప్పి నా పని త్వరగా ముగించుకొని వెళ్ళాను.

"వందనాలయ్యగారు" బక్క పలచగా ఉన్న ఒక నడికారు రైతు మోస్తరు వ్యక్తి భుజానికి మాసిన సంచితో దర్శనమిచ్చాడు.

"వందనాలు, కూర్చోండి!" అన్నాను సాదరంగా కుర్చీ చూపుతూ. "అమ్మగారు, పిల్లలు బాగున్నారండి" అన్నాడు మాతో బాగా పరిచయమున్న వాడిలా. ఒక రకమైన తెచ్చి పెట్టుకున్న చొరవ చిరుదరహాసం కనిపించాయి. ఆ వ్యక్తిని కించిత్తు పరికించి చూసిన మీదట తలూపి. "చెప్పండి!" అన్నాను. "ఏం లేదండి! ఊరకే ప్రార్థన చేసిపోదామని వచ్చాను" అన్నాడు. అంటూనే మరోమారు మందహాసం చేశాడు. "అలాగే చేయండి!" అంటూ మా శ్రీమతిని, పిల్లల్ని హాల్లోకి పిలిచాను. తనది ప్రక్క జిల్లా అని, తరచూ ఈ ఊరు వస్తూ ఉంటానని, తాను ప్రార్థించగా చాలా మందికి స్వస్థత చేకూరిందని, కొందరికి సంతానం కలిగారని ఉత్సాహంగా చెప్పుకుపోతూ ఉంటే. ఆదివారపు వంటగది హడావిడీలో ఉన్న మా ఆవిడ ముఖం చిట్లించడం గమనించి, "తమరు ప్రార్థించండి" అన్నాను సంభాషణకు ఫుల్‌స్టాప్ పెట్టేస్తూ.

ఆ తర్వాత ఆ వ్యక్తి తప్పులు తడకలతో పది నిమిషాల పాటు జడివానలా ప్రార్థించి వదిలేసరికి మా ఆవిడ వంటిట్లోకి, పిల్లలు స్నానాల గదులకు పరుగుతీశారు. చిన్నగా దగ్గుతూ, నవ్వుతూ నిలబడ్డ ఆ వ్యక్తికి నేనో యాభై రూపాయల నోటు చేతుల్లో ఉంచడం, వారు అప్పుడప్పుడూ వస్తూ ఉంటానని ఆదరణ వాక్కో, నోటీసో జారీచేసి వెళ్ళిపోవడం క్షణాల్లో జరిగిపోయింది.

నేను మళ్ళీ ఆలోచనలో పడ్డాను. "ఏమిటిది? పొరపాటు చేశానా?" కొందరు ఇలా ప్రార్థనలు చేస్తామంటూ రావడం ఈ మధ్య పరిపాటై పోతోంది. వారికి రక్షణా అనుభవమూ, వాక్యానుభవము ఉండదు. బ్రతుకు దెరువుకు ఇదో మార్గమైపోతుంది. మరికొందరు నవ్వుకుంటూ ఎకాయికి ఇంట్లోకి వచ్చేస్తారు – అడగడాలు గట్రా ఉండవు.

అయ్యా! నేను పేదవాణ్ణి నా పరిస్థితి ఇది. ఏదైనా సహాయం చేయండి అని యదార్థంగానే అడగవచ్చు. కాని అలా అడగరు గాక! అడగరు. సమయాన్ని, సందర్భాన్ని అవతలివారి పరిస్థితుల్ని పట్టించుకోరు. ప్రార్థనలు చేస్తామంటూ పెద్దలెవరూ లేనప్పుడు ఇంటిలో చొరబడి పిల్లలూ, ముసలివాళ్ళ కళ్ళు కప్పి ఖరీదైన వస్తువుల్ని మాయచేయడం జరిగినట్టు విన్నాం కూడా. హాల్లో గోడ గడియారం గంటలు కొట్టడంతో నా ఆలోచన అక్కడికి తెగిపోయింది. హడావిడిగా టిఫిన్లు, కాఫీలు ముగించి అందరం సిద్ధపడి చర్చీ ప్రాంగణం చేరుకున్నాం. చర్చీలో నేను కూర్చునే కుర్చీ ఖాళీగా ఉండటం చూసి సంతోషించాను. ఈ మధ్యకాలంలో నేను ఆ కుర్చీలోనే కూర్చోవడం గమనించిన సంఘస్తులు దాన్ని నాకు పర్మినెంట్‌గా రిజర్వ్ చేసినట్టుంది. సావధానంగా నడుస్తూ వెళ్ళి కుర్చీలో కూర్చున్నాను.

"కుర్చీ గారూ! వందనాలండీ!" అన్నాను. మహదానంద పడిపోతూ, తమకు నమస్కారము చేసే వారికే నమస్కారము చేసే సంస్కారాలు పెరుగుతున్న నేటి పరిస్థితుల్లో తననిలా ప్రేమగా పలుకరించడం చూసి సంబర పడిపోయింది కుర్చీ. ఆ వారపు విశేషాలు అడిగి చెప్పించుకుంది. కాసేపు మా మధ్య మౌనం రాజ్యమేలింది.

“కథ చెప్పవా ఏమిటి!” అన్నాను సంశయంగా “ఎందుకు చెప్పనూ! ఇవాళ నీకు సహోదరుల మధ్య ఐక్యత దాని అవశ్యకత గురించిన కథ చెబుతా విను” అంది కుర్చీ.

“అబ్బో! ఇదో చక్కని నీతి కథ కాబోలు అనుకుని వినడానికి” ఉపక్రమించాను. చెప్పడం మొదలు పెట్టింది కుర్చీ.

“అది ఒకానొక పట్టణం. అందులో బోలెడన్ని శాఖలకు చెందిన చర్చీలు అదే మిత్రమా! వివిధ డినామినేషన్లకు చెందిన సంఘాలు, కొన్ని సంఘాలు ఆదివారాల్లోను మరికొన్ని వారం పొడవునా వివిధ సంఘకార్యక్రమాలతో ఆనందంగా సాగిపోతున్న కాలమది. కాని కలకాలం ఒక తీరు గడవదు అంటారు. అలాగ దేశంలో రాజకీయ అధికారాలు మారాయి. సమాజంలో కొందరి నైజాలు మారాయి. క్రైస్తవులపైన, తదితర మైనారిటీల పైన, దాడులు, అత్యాచారాలు మొదలయ్యాయి. క్రైస్తవులపై ప్రత్యేకించి జరుగుతున్న పాశవికమైన చర్యల్ని, అరాచకాల్ని, చిన్నాచితకా గిల్లికజ్జాలుగా భావించి ప్రభుత్వం పట్టించుకోవడం మానేసింది. మరి దాన్ని రిమోట్‌తో కంట్రోలు చేసే వ్యవస్థ ఒకటి ఉంటుంది కదా!'' తదనుగుణంగా నడుచుకోవాలాయె.

ఇదిలా ఉండగా ఒక ఫాదిరిగారు ప్రక్కనున్న పల్లెటూరికి సువార్తపనికై వెళ్ళేవారు. వారి శాఖకు చెందినదే అక్కడొక సంఘం ఉంది. “లెంట్‌డేస్” ను పురస్కరించుకుని రోజూ ఒక గంటపాటు జరిగే రాత్రి కూటానికి వెళ్తూ, వస్తూ ఉన్నాడాయన.

అన్ని రకాల అండదండలతో పెరుగుతున్న మత దురహంకారం ఆ పల్లెలో అప్పుడప్పుడే వేళ్ళూనుకుంటూ ఉన్నది. దానికి ఆనవాళ్ళుగా చర్చీ కాంపౌండ్ గోడల మీద “భారతదేశంలో ఉండాలంటే వందేమాతరం పాడాలని, సరస్వతి వందనం చేయాలని, హిందూదేశం హిందువులదే” అని రకరకాల నినాదాలు దర్శనమిచ్చేవి. పాపం పాదిరిగారు ఎప్పటికప్పుడు సున్నం కొట్టించడము అవతలి వాళ్ళు మళ్ళీ ఆ నినాదాలు వ్రాయడము పరిపాటైపోయింది. ఒకరోజు బస్సు దిగి పల్లె చేరుకుని మందిరం కేసి నడుస్తున్న ఫాదిరిగార్ని ఒక ఆజానుబాహుడైన ఒక యువకుడు అడ్డుకుని “ఇదిగో! నీవు ఇక్కడ ప్రార్థన పెట్టడానికి వీల్లేదు” అంటూ హూంకరించాడు.

“చర్చిలో ప్రార్థన పెట్టుకుంటే తప్పేమిటయ్యా!” అని నవ్వి ముందుకు సాగిపోయారు పాదిరిగారు.

ఆలయం మెట్లెక్కుతూ ఉండగా విసురుగా వచ్చిన ఆ ఆగంతకుడు “అరె! నీ కెంత పొగర్రా! చెబుతుంటే వినపడదూ!” అని బూతులు తిడుతూ, కర్రతో ఫాదిరి తలపై బలంగా మోదాడు. అంతే! ఫాదిరి అక్కడికక్కడే రక్తపు మడుగులో కుప్ప కూలిపోయాడు. ఆ తర్వాత సంఘస్తుల్లో కొందరు పరుగెత్తుకుని వస్తే, మరికొందరు ఊర్లో పెద్ద కులస్థులకు కోపం వస్తుందేమోనని తమ తమ ఇళ్ళలోకి దూరి తలుపులు బిగించుకున్నారు. “గొర్రెల కాపరిని కొట్టుదును, మందలోని గొర్రెలు చెదరిపోవును” అనే లేఖనం మళ్ళీ ఇరవై ఒకటో శతాబ్దంలో కూడా నెరవేరింది.

ఏదో విధంగా ఫాదిరిగారిని పట్నం తీసుకువచ్చి హాస్పిటల్లో చేర్పించారు. పోలీసు రిపోర్ట్ ఇవ్వటం కూడా జరిగిపోయింది. అయితే ఎవరెవరో వచ్చి ఫాదిరిని చూసిపోతున్నారు. కాని తోటి సంఘాలకు చెందిన ఫాదిరులే రాలేదు. “గాయపడ్డ ఫాదిరిని చూసొచ్చిన ఒక విశ్వాసి తమ ఫాదిరితో ఆ సంగతి చెబితే ఆయన అయ్యో! పాపం అని పెదవి విరచి ప్రార్థిద్దాంబ్రదర్ అనేశాడు” సింపుల్‌గా.

మరొక ఫాదిరిగారు అక్కడ ఊర్లో వాళ్లకు, ఆ సంఘంలో కొందరికి గొడవలేవో ఉన్నాయంట బ్రదర్! అంటూ తేలగొట్టేశాడు. అదేవారం “నేను రోగినై యుంటిని, నన్ను చూడవచ్చితిరి, చెరసాలలో ఉంటిని నా యొద్దకు వచ్చితిరి అనే అంశం మీద గంభీరా ఉపన్యాసం చేసిన ఒక మందిరపు పెద్ద. క్రీస్తు కోసం అన్ని సహించాలి బ్రదర్ అన్నాడే కాని ప్రసంగానికి తానే సార్ధకత చేకూర్చలేకపోయాడు. మరో చర్చీ ఫాదర్ వాదన మరీ వింతగా ఉంది గాయపడ్డ ఫాదిరి తనకు జరిగిన అన్యాయాన్ని గూర్చి అన్ని సంఘాలకు తిరిగి చెప్పాలట,

**తరువాయి భాగం 19వ పేజీలో**

# ఫాదర్ హయ్యర్ (1793 - 1873)

**(ఆంధ్రలో సేవ 1842 - 1871)**

ఆయన దేవుని కొరకు ప్రయాణములు చేయడము నేర్చుకొనినారు. నేను కూడా లేకుండా మీరు జీవించడము అలవాటు చేసుకోవాలి. “దేవుడు నన్ను పిలవడం వింటున్నాను. నేనును ఆయన కొరకు ప్రయాణించవలసి ఉన్నది. ఏం! భయములేదు. మనము దేవునిలో ఒకటిగా ఉన్నాము. మీ తండ్రి కొరకు ప్రార్థించండి. నా కొరకును ప్రార్థించండి” అని చివరి హెచ్చరికలు చేసినది. పిల్లలందరు తనను ముద్దు పెట్టుకున్నారు. “అమ్మా గుడ్‌నైట్” అని చెప్పి ఎవరి గదికి వారు వెళ్ళినారు. మేరీ, హయ్యరులు కూడా ఆమె గదిలో ప్రార్థన చేసికుని చాలా విషయములు మాట్లాడుకున్న తర్వాత నిద్రకు ఉపక్రమించారు.

రాత్రి గడిచింది మరుసటి దినము ఆదివారము (జనవరి13,1839) ఉదయం పది గంటలకు పిల్లలు, హయ్యరు నిశ్చేష్టులైనారు. దుఃఖ వదనము, వాతావరణము, చలి భీకరముగా ఉన్నది. అంత మంచులోను ప్రజలు దేవాలయమునకు వెళ్ళుటకై తొందరపడుచున్నారు. అయితే హయ్యరుగారి గృహము వద్ద నిశబ్దము ఆవరించియున్నది. పాస్టర్ రిజెర్ గారు దేవాలయమునకు వెళ్ళే ముందు హయ్యరుగారు ఇంటివద్ద ఆగారు. విషయమును గ్రహించ్చారు. ఆది విషాదమే. దేవాలయములో రిజెర్ పాస్టర్ గారు ఆమెను గురించి ఈ విధంగా సాక్షమిచ్చారు.

“మన ప్రియ స్నేహితురాలు” విశ్వాసి అయిన మన సంఘ సభ్యురాలు మేరీ హయ్యరు (వయస్సు యాభై సంవత్సరాల తొమ్మిది నెలల ఇరువై రోజులు) ఈ ఉదయం పది గంటలకు దేవుడు తన సన్నిధికి పిలుచుకొన్నాడు. ఆమె ఆదర్శ గృహిణి, ప్రేమగల తల్లి, మంచి స్నేహితురాలు, ఎవాంజెలికల్ లూథరన్ సంఘములో విశ్వాసియైన సభ్యురాలు, క్రీస్తువలె ధైర్యముతో సిలువను, సహనముతో, జీవిత కష్టములను భరించిన ధీశాలి. మేరీ హయ్యరు యొక్క సానుభూతి, సహకారముల వలననే హయ్యరు సంఘములో ఎంతో సేవ చేయగలిగాడు. ఆమె సమాధి యిప్పటికిని ఫ్రైడెన్స్ చర్చి సిమెటెరీ (సమాధుల దొడ్డి)లో భద్రముగా ఉన్నది. తల్లిలేని లోటు పిల్లల భవిష్యతునకు గొడ్డలి పెట్టువంటిది. హయ్యరుకు కూడా అది తీరని లోటే. ఈ కష్టాలతోనే ఒక సంవత్సరము గడిచినది. అయితే దీని వెనుక దేవుని యొక్క గొప్ప దయా, సంకల్పము ఇమిడి యున్నదని హయ్యరు ధైర్యము పొందాడు. పిల్లలు మాత్రం తట్టుకోలేక పోయారు.

హయ్యరు యొక్క సేవాఫలితముగ ట్రినిటీ దేవాలయము 1840లో ప్రతిష్ఠింపబడినది. పెన్సిల్వేనియా సినడు, తల్లి సినడు వంటిది. 1837లో విదేశీ మిషనరీ సమాజము స్థాపింపబడినది. ఈ విషయము తెలిసికొన్ని హయ్యరు ఆ సమాజము ద్వారా విదేశములకు మిషనరీగా వెళ్ళుటకు సిద్ధపడాడు. 1840 మే లో జనరల్ సినడుకు సంబంధించిన ఫారిన్ మిషనరీ సొసైటీ అతనిని మిక్కిలి తగిన వ్యక్తిగా భావించి హయ్యరునకు ఆహ్వానము వచ్చింది. ట్రినిటీ సంఘస్థులు అతనిని వదలుకొనుటకు ఇష్టపడుట లేదు. కాని, దేవుని చిత్తమునకు లోబడ్డాడు హయ్యరు. 1837 నాటికే హయ్యరు మూడు సంఘములను స్థాపించాడు. పిట్స్‌బర్గ్‌లో గొప్పసేవ చేశాడు. మొదటి ఇంగ్లీషు సంఘమును ఐక్యలూథరన్ సంఘముగా స్థాపించాడు. మిస్సోరీ సినడులో ట్రినిటీ సంఘమును, అల్లేఘనిలో పరి. యోహాను సంఘమును స్థాపించినాడు. పిట్స్‌బర్గ్‌లో లూథరానిజమ్‌నకు పితామహుడను బిరుదుకు హయ్యరు అన్ని విధాల అర్హుడు.

సేవాపరాయణుడైన హయ్యరును అమెరికాలోని ఎఱ్ఱ ఇండియన్ల మధ్య సేవ చేయుటకు పంపించ వలయునని పెన్సిల్వేనియా విదేశ సువార్తిక సంఘ సమాఖ్య నిర్ణయించు కున్నది. 1810లోనే బోస్టన్ నగరమునందు బోర్డ్ఆఫ్ కమిషనర్స్ ఫర్ ఫారిన్ మిషన్స్ అను సంస్థ స్థాపించబడి సేవచేయుచున్నది. ఒక వేళ ఇండియాకు వెళ్ళవలసి వచ్చినా సిద్ధముగా నుండుమని హయ్యరును సమాఖ్య 1840లో హెచ్చరించింది.

భార్యా వియోగము నుండి పూర్తిగా కోలుకునక ముందే ఈ ప్రతిపాదన వచ్చింది. హయ్యరును పంపించుట ద్వారా ఇండియాలోని పేదలైన అన్యులకు రక్షణ సువార్త ప్రచురింపబడగలదని సమాఖ్య నమ్మినది. దానికి సమాధానముగా మిషనరీలను చంపి తినివేసిన నరమాంస భక్షకులుండు, న్యూజిలాండ్ దేశమున కైనను వెళ్ళుటకు తన సంసిద్ధతను తెలియజేశాడు. తన ఇష్టాయిష్టాలతో పని లేదని, దేవుడు తనను ఎక్కడకు పంపించాలని నిర్ణయించాడో, ఆ ప్రదేశము ఎట్టిదైనా వెళ్ళుటకు సిద్ధముగా నున్నానని సమాఖ్యకు జవాబిచ్చాడు. "చిత్తగించుము నేనున్నాను, నన్ను పంపుము" (యెషయా 6 :8) ఇది హయ్యరు స్థిరచిత్తము, ఇది హయ్యరు మనోగతము.

ఇండియా తూర్పు తీరములోని తిరునల్వేలి ప్రాంతములో ముల్లరు గారు ఒంటరిగా సేవ చేయు చున్నారు. ఆయనకు సహాయకునిగా వెళ్ళుట మంచిదేమో మీరే ఆలోచించుడని సూచన ప్రాయముగా సమాఖ్యకు విన్నవించ్చాడు. అయితే ఇండియాకు పంపించుట అధిక దన వ్యయముతో కూడిన ప్రణాళిక. కనుక సమాఖ్య సందిగ్ధావస్థలో పడినది. అతనిని ఇండియాకు పంపించుటకు ఇచ్చు జీతము సంవత్సరమునకు ఆరు వందల డాలర్లు వారియొద్ద లేనట్లైతే తాను సమాఖ్య వారికి వెయ్యి డాలర్లు అప్పుగా యివ్వగలనని, దానిపై వచ్చే వడ్డీతో తనను ఇండియాకు పంపించవచ్చునని తన సంసిద్ధతను వ్యక్తపరచినాడు. "పైగా సమాఖ్యవారికి ఆర్థిక సహాయము చేయు స్థితికి వచ్చినాడంటే ఎంతగొప్ప!" ఇండియాలో సువార్తను ప్రకటించుటకు తనకు గల ఆసక్తిని కనుపరచాడు. అతని ఆసక్తిని మెచ్చుకొనిన సమాఖ్యవారు అతన దగ్గరే డబ్బుతీసికొని అతనిని పంపించడం భావ్యము కాదని గ్రహించి, వారి ఖర్చుతో హయ్యరును ఇండియాకు పంపించుటకు తీర్మానించు కొన్నారు. అతని ఆసక్తి మాత్రమే కాదు, అతని ఔదార్యము కూడ వారిని ఆకట్టుకున్నది. హయ్యరును ఇండియాకు మిషనరీగా పంపించుట ఖరారైనది. అప్పటికి అతడు పిట్స్‌బర్గ్‌లో పనిచేయుచున్నాడు. దేవునికి స్తోత్రము. "భారతదేశమా? ముఖ్యముగా ఆంధ్ర దేశమా?" నీ భాగ్యమెంత గొప్పది!.

ఇంతలో (1840) మేరీలాండ్ విశ్వ విద్యాలయములో వైద్యశాస్త్రము, సంస్కృత భాష అభ్యసించ్చాడు హయ్యరు. ఫిలదెల్ఫియాలోని పరి॥ పౌలు దేవాలయములో అయిదవ తేది. అక్టోబరు, 1841 (ఆదివారము)న హయ్యరును విదేశీ మిషనరీగా అభిషేకించుట జరిగినది. అదే రోజున పరి॥ పౌలు దేవాలయములో నీవు లేచి నినేవే మహాపురమునకు పోయి నేను నీకు తెలియజేయు సమాచారము దానికి ప్రకటన చేయుము. (యోనా. 3:2) అను వచనముపై ఆత్మ వేశముతో కూడిన గంభీరమైన ప్రసంగము చేశాడు. అని చెప్పిన జేమ్స్ ఎల్. క్రిసెన్‌సన్‌తో ఏకీభవించినాడు హయ్యరు. ఇంతగొప్ప వాక్యోపదేశకుని వదులు కుంటున్నందుకు వకింత బాధపడ్డారు. కానీ ఒక గొప్ప దైవ వర్తమానికుడు, బోధకుడునైన హయ్యరును ఇండియాకు వారి సినడు మిషనరీగా పంపించుట వారి భాగ్యమని ఊరట చెందారు. హయ్యరు మిషనరీగా వెళ్ళుటకు అన్ని విధాల యోగ్యుడని చెప్పవచ్చును.

**(సశేషం)**

**మీ జీవితానికో అద్భుతం అవసరమా?**

అలాగైతే గుంటూరు, కన్నావారు 4వ లైన్లోని ఎల్షద్దాయ్ చర్చిలో

**ప్రతినెల రెండవ శనివారం రాత్రి 10గంటల నుండి ఉదయం 5 గంటల వరకు**

ప్రజలందరికీ **జరిగే సంపూర్ణరాత్రి ప్రార్థనారాధన** లో ఆహ్వానం

బంధుమిత్ర సమేతంగా పాల్గొని దైవాశీస్సులు పొందండి.

అంతర్జాతీయ సువార్తికులు, అద్భుతఘడియ T.V.కార్యక్రమ సందేశకులు (9 నిమిషాలు గుండె ఆగి మృతిచెంది యేసుప్రభుని కృపవలన సజీవులైన) **బిషప్ డా॥శాంతవర్ధన్ గారు** దైవ సందేశమిచ్చి ప్రతిఒక్కరికి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.

గమనిక: గుంటూరు, ఎల్షద్దాయ్‌చర్చిలో ప్రతి ఆదివారం ఆరాధన ఉదయం 11-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గం॥ల వరకు

ప్రతి మూడవ శనివారం సా॥ 6 గం॥ల నుండి రాత్రి 10గం॥ల వరకు విజయవాడ, ప్రభోధబుక్‌సెంటర్,C.S.i ఆడిటోరియంలో వీరిచే మహిమాన్వితసభ జరిగించబడును.

ప్రతి సోమవారం ఉదయం **గం. 6-30 ని.లకు "అద్భుతఘడియ"** T.V కార్యక్రమం '**శుభవార్త**' T.V ఛానల్లో వెలువడును.

అత్యవసరప్రార్థనాఅక్కరలకుఫోన్(0863)2354536,సెల్:09848113886

Email:santhavardhan@yahoo.com.
Web:www.goodnewsmessengers.org.in



**FOR FREE CORRESPONDENCE COURSES WRITE TODAY**

ABUNDANT LIFE STUDIES, P.O. BOX-318,
GUNTUR-522004 (CELL:9959952838)
Website:www.abundantlifestudies.org.in

**సమృద్ధి జీవం అధ్యయనాలు**

(ఇంగ్లీష్, తెలుగు భాషలలో)

ఉచిత కరస్పాండెన్స్ కోర్సుల నిమిత్తం నేడే మాకు వ్రాయండి.

మా అడ్రస్: అబండెంట్ లైఫ్ స్టడీస్, పోస్ట్‌బాక్స్-318, గుంటూరు-522004 (ఫోన్:9959952838)



**మీ వీడియో, ఆడియో అక్కరలకై సంప్రదించండి**

**జేకి డిజిటల్స్**

1/2 సూర్యటవర్స్(బెంజిసర్కిల్ వద్ద)
నారాచంద్రబాబునాయుడు కాలనీ
విజయవాడ-520010
(ఫోన్:9849819094)

**For your**
**VIDEO & AUDIO NEEDS VISIT**
**JAKIE DIGITALS, VIJAYAWADA-520010**


# సువార్తలేని కరువు ప్రాంతములు

**10 గ్రామములకు ఒక్క సువార్తీకుడు, సంఘకాపరి కూడా లేని సువార్త కరువు ప్రాంతముల విషయములో ఆత్మల భారము కలిగిన సువార్తీకులు, సంఘకాపరులు, మిషన్ ఆర్గనైజేషన్స్ మమ్ములను సంప్రదించినచో పై ప్రాంతముల వివరములు తెలియజేసేదము.**




క్విజ్

# జూలై నెల ప్రశ్నలు

64

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే ఈ శీర్షిక ఉద్దేశ్యం.

**కీర్తనలు ప్రారంభం 101 నుండి 118 వరకు**

***1. అహారము ఎక్కడి నుండి వచ్చును?***

**2. జ్ఞానమునకు మూల మేది?**

### ఈ నెల పోషకులు :

| | | |
|---|---|---|
| శ్రీ డోకల రాజేశ్వర రావు | విశాఖ | 2000 |
| బిషప్.డాక్టర్.ఎమ్.ఎస్.శాంతవర్ధన్ | గుంటూరు | 1000 |
| డా ॥ పిక్కిలి హూస్సేనయ్య | బేస్తవారిపేట | 1000 |
| శ్రీ యడవల్లి ప్రసాద రావు | వరంగల్ | 1000 |
| శ్రీ. బెతంశెట్టి శంకర రావు | ఒంగోలు | 1000 |
| శ్రీ. బెతంశెట్టి ప్రకాశ్ | ఒంగోలు | 1000 |
| శ్రీమతి. ఉమ లక్ష్మణ రావు | త్రివేంద్రం | 1000 |
| శ్రీమతి. రత్నకుమారి హనోకు | ఇబ్రాహీంపట్నం | 800 |
| అ॥పో॥ ఎబినేజర్ | హైదరాబాదు | 500 |
| ప్రసన్న భారతి | ఒంగోలు | 500 |
| శ్రీ చేబ్రోలు సాల్మన్ రాజు | నర్సరావుపేట | 500 |
| శ్రీమతి. చోరగుడి కనికరమ్మ | కోలవెన్ను | 300 |
| శ్రీమతి. చంద్రకళ బోయోజు | ఒంగోలు | 200 |
| శ్రీ. జంగాల ఆనందం | ఒంగోలు | 200 |
| శ్రీమతి కూచిపూడి సౌభాగ్యమ్మ | ఒంగోలు | 200 |
| పాస్టర్ విజయ చంద్ర | బెంగులూరు | 200 |
| శ్రీ అబ్రహాము శామ్యూల్ శర్మ | పొన్నూరు | 200 |
| శ్రీమతి. శారా అబ్రాహాము | కాకినాడ | 200 |
| శ్రీ. కంచెర్ల వసంతకుమార్ | గుంటకల్ | 200 |

**జూన్ నెల ప్రశ్నలకు జవాబులు:**

**1. యెహోవా ఆలోచనలు ఎట్టివి? వాటిని గ్రహింపనివారు ఎట్టివారు?**

**జవాబు :** యెహోవా ఆలోచనలు అతి గంభీరములు, వాటిని గ్రహింపనివారు పశుప్రాయులు. **కీర్తనలు 92: 6.**

**2. యెహోవా రక్షణ సువార్తను ఎప్పుడు ప్రకటింపవలెను?**

**జవాబు :** అనుదినము ఆయన రక్షణ సువార్తను ప్రకటించాలి. **కీర్తనలు 96: 2**

**3. బలిపీఠము వద్ద పక్షులకు ఆశ్రయ స్థానము ఎట్ల సాధ్యమని మీరు భావించుచున్నారు?**

**జవాబు :** ప్రవచన రీతిగా బలులు, హోమములు ఆగిపోవునని తాత్పర్యము.

**జవాబులు వ్రాసిన వారు :**

**శ్రీమతి జి. అన్నమ్మదానియేలు (సరసారావుపేట)**
**శ్రీమతి శాంతాగ్రేస్ (మచిలీపట్నం)**
**శ్రీమతి బత్తుల ఆనీమేరి (హైదరాబాదు)**
**శ్రీ పల్వాయ్ ధర్మేష్ (వరంగల్)**

Delay - Dangerous.

Mission servces were being held in a certain district in Irland. After one of these services, two women were discussing them in the local grocery shop. The one woman, a Christian, was telling the other her need of Christ. The other woman could not see her need, but replied; "oh, well, I must turn over a new leaf " "But," said the Christian woman, "you might be at the end of the book, there will be no more to turn over." There was silence after that -

Christian Herald.

పెద్ద కథ

# విశ్వాసంలో మరో మెట్టు 9

మీరు ఏ దేశం నుండి వచ్చారు, ఎంతకాలం వుంటారు, మీ వయస్సెంత మొదలైన ప్రశ్నలు అడుగుతుంటే ఆమె జవాబు చెప్పి 'ఇక వెళ్తాము' అన్నది. 'ప్రార్ధన చేసి వెళ్లండి' అన్నాను. 'లేదు, నువ్వు నీ కళ్ళతో ప్రభువును చూశావు' అని ప్రక్కకి వెళ్ళి నా కుమార్తె ఆమె చేతుల మీద నీళ్లు పోస్తుండగా సబ్బుతో చేతులు కడుక్కుని వెళ్ళిపోయింది.

పెద్ద కడుపు, సన్నని కాళ్ళు చేతులతో నాకు ఏమి స్వస్థత కలుగలేదు. కదిలితే కడుపులో కత్తులు గుచ్చుకున్న నొప్పి. నా చిన్న కుమారుడు నతనయేలు బెంగుళూరు నుండి వచ్చాడు. నా తమ్ముడు కొంతడబ్బు యిచ్చాడు. మరుసటిరోజు హైదరాబాద్ వెళ్ళి పరీక్ష చేయించుకొని వెంటనే ఒంగోలు రావాలి అన్నాడు నా కుమారుడు. ఉదయాన్నే నా స్నేహితుడు డా॥ కృపారావుని చూసి సాయంకాలం హైదరాబాదు వెళ్దాము అన్నాను. ఉదయం 8 గంటలకు డా॥ కృపారావుగారి హాస్పి టల్‌కు వెళ్ళాము. అక్కడి నర్సులు ఇద్దరు నా దగ్గరకి వచ్చి 'ఇంత కడుపు అయ్యేదాకా వుండి, ఇప్పుడు చావటానికి ఆస్పత్రికి వచ్చావా' అని కోపంగా అన్నారు. 'అదికాదు కృపారావు నా స్నేహితుడు. ఆయనను చూడటానికి వచ్చాను' అన్నాను. అందుకు వారు 'ఆయన ఆ చివరి గదిలో వుంటారు, ఆయన చాలాకాలంగా పేషంట్సుని చూడటంలేదు, ఆయన కుమారుడు కేశవబాబు చూస్తున్నారు' అని చెప్పారు. అయితే యింటికి వెళ్దాము అన్నాను నా కుమారునితో. వచ్చాము కదా చూపించుకొని వెళ్దాము అన్నాడు నా కుమారుడు. నేనింత వరకు కేశవబాబును చూడలేదు. ఆయన గదిలోకి వెళ్ళి 'నేను మీ తండ్రిగారి స్నేహితుడను, ట్రీట్‌మెంట్‌కోసం రాలేదు, నా పరిస్థితి ఎలా వుందో తెలుసుకుందామని వచ్చాను' అని చెప్పాను.

అందుకు ఆయన 'మీరు లోపలికి వచ్చేటప్పుడే చూశాను, మీరు రెండురోజుల కంటే ఎక్కువకాలం బ్రతకరు' అని 'అయినా మీరు హైదరాబాద్ వెళ్ళాలనుకుంటే డా॥ నాగేశ్వంరెడ్డిగారి వద్దకు వెళ్ళి ప్రయత్నించి చూడండి. పంజాగుట్టలో మెడినోవా వ్యాధి నిర్ధారణ కేంద్రం అది అన్నాడు. 'సరే, రిఫర్ చేయండి, మేము హైదరాబాద్ వెళ్ళాలనుకుంటున్నాము' అని చెప్పాను. 'ముందు మీ రైల్వే రిజర్వేషన్ టిక్కెట్టు నాకు చూపండి అప్పుడు వ్రాసి ఇస్తాను' అన్నాడు. రైల్వేస్టేషన్ ప్రక్కనే వుండటం వలన నా కుమారుడు అరగంటలో రిజర్వేషన్ చేయించుకొని వచ్చాడు. డాక్టర్ కేశవబాబు దగ్గర లెటర్ తీసుకొని ఆ రాత్రే హైదరాబాదు బయలుదేరాము.

నేను హైదరాబాద్ రావటం అక్కడే వున్న నా వాళ్ళెవరికీ సంతోషం కలిగించలేదు. అయినా నా దగ్గర వున్న డబ్బుతోనే పరీక్షలు చేయించుకొని ఎవరినీ నేను ఎప్పుడూ డబ్బులు అడగనని తెలుకున్నారు. పంజాగుట్టలోని మెడినోవాకు ఉదయం పది గంటల-ముప్పై నిమిషాలకు వెళ్ళాము. తొమ్మిది వందల యాభై రూపాయలు కట్టించు కొని గదిలోకి తీసుకెళ్ళి నోట్లో ఒక ఇనుపగొట్టం పెట్టి, వెలుగుతున్న రెండు చిన్నబల్బులు నా కడుపులోకి దించి, కంప్యూటర్‌తో ఫోటో తీశారు. తర్వాత సాయంకాలం మూడు గంటల వరకు ఎన్నెన్నో పరీక్షల కొరకు అనేకచోట్లకు తీసుకొని వెళ్ళారు.

చివరలో ఎక్కడో ఒక మూల గదిలో కూర్చున్న డా॥ నాగేశ్వరరెడ్డిగారి (ఈమధ్యకాలంలో ఈటీవిలో శనివారం మార్గదర్శిలో ఆయనను గురించి చూపించారు) వద్దకు తీసికొని వెళ్ళారు. ఆయన చేతిలో నా పరీక్షల కాగితాల కట్ట వుంది. ఆయన వాటిని చూస్తూ, నేను లోపలికి రాగానే

**'ఇవన్నీ మీ పరీక్షల కాగితాలు, ఇవికాక మీరు పదిహేను రోజుల క్రితం ఒంగోలులో స్కానింగ్ చేయించిన కాగితాలు వున్నాయి. ఒంగోలులో చేయించిన స్కానింగ్‌లో మీకు యాభై శాతం జబ్బు వున్నది. అంత జబ్బుతో ఎవరూ బ్రతకరు. కాని మీరు బ్రతికే వున్నారు. మా స్కానింగ్ మిషన్లు అన్నీ విదేశాల నుండి వచ్చినవి. చాలా మంచి మిషన్లు. కాని వాటిలో**

**తీసిన రిపోర్టులో మీ శరీరంలో ఏ జబ్బు కనిపించటం లేదు. చాలా ఆశ్చర్యంగా వుంది. అందుకే మిమ్మల్ని నాలుగు గంటల పాటు రకరకాల పరీక్షలు చేశాము. మీ తల వెంట్రుకల నుండి పాదాల వరకు రకరకాల పరీక్షలు చేసినా మీ శరీరంలో ఈ జబ్బేకాదు, ఏ రకమైన జబ్బూ లేదు. మీ కడుపు నిండా నీరు వుంది. అది ఇప్పుడు తీస్తే మళ్ళీ వస్తుంది. రెండు రకాల మాత్రలు వ్రాశాను, ఇరవై ఒక రోజులపాటు వాడితే కడుపు మామూలు స్థితికి వస్తుంది'** అన్నాడు.

'21 రోజుల తర్వాత మరలా ఇక్కడికి రావాలా?' అని అడిగాను. 'నీకు అసలు ఏ జబ్బు లేనప్పుడు మరలా ఎందుకు రావడం. నీకు ఇష్టమైతే రా, అంతేకాని నువ్వు మరలా ఇక్కడికి రావలసిన అవసరం లేదు' అన్నాడు. "పథ్యం ఏమిటి?" అని అడిగాను. 'నీ ఒంట్లో నెత్తురు లేదు. అందుకని నీకు ఏది ఇష్టమైతే అది తిను కాని ఉప్పు తక్కువగా తీసుకో" అన్నాడు.

హైదరాబాద్ స్టేషన్‌కి వచ్చి చెన్నై ఎక్స్‌ప్రెస్‌లో ఎక్కి సీటు మీద పండుకున్నాను. బండి చాలా రద్దీగా వుంది. నా కడుపు చూసిన వాళ్ళంతా భయపడి నన్ను లేవమని అనలేదు. ఒంగోలు వచ్చిన తర్వాత డాక్టరుగారు చెప్పినట్లుగానే అన్నీ రకాలైన భోజనాలు, మాంసం, చేపలు ఎక్కువగా తినటం ప్రారంభిం చాను. డాక్టరుగారు చెప్పినట్లుగానే నా కడుపు సాఫీగా అయ్యింది. రెండు నెలల తర్వాత ఒకరోజు ఉదయం తొమ్మిది గంటలకు చర్చీ ముందు కుర్చీలో కూర్చున్నాను. స్కూలు పిల్లలకు బరువు చూసే మిషన్ ఎవరో తీసుకుని వెళ్తుంటే, నేను నా బరువు చూసు కున్నాను. అరవై ఆరు కేజీలు బరువు వున్నాను నేను. నేను పుట్టిన తర్వాత ఎప్పుడూ ఆరవై కేజీలు కూడా లేను. మరలా మూడు నెలలకు తెనాలి స్టేషన్‌లో బరువు చూసుకుంటే డెబ్భై యుక్కటి కేజీలు వున్నాను. నాకనుమానం వేసి ప్రక్కన కూల్‌డ్రింక్ షాపు అతన్ని మిషన్ బాగానే పనిచేస్తుందా అని అడిగాను. బాగానే వుంది అన్నాడు.

ఒక నెల తర్వాత చర్చిలో బుధవారం సాయంకాలం వాక్యం చెప్తూ ఎడమ చేయి మణికట్టు దగ్గర గీరితే రక్తం వచ్చింది. మరుసటి రోజు గవర్నమెంట్ హాస్పిటల్‌కి వెళ్ళి చెప్పాను. మీకు ఏ జబ్బూ లేదు, శరీరంలో రక్తం ఎక్కువ అయింది అన్నాడు డాక్టరు. ఏం చెయ్యమంటారు అని అడిగాను. రక్తదానం చెయ్యమని సలహా ఇచ్చాడు డాక్టరు. "నా రక్తం పనికివస్తుందా?" నాకు ఐదు నెలల క్రితం పసికర్లు అయ్యాయి అన్నాను. ఆయన నాకు రక్త పరీక్ష చేసి, మీకు అసలు ఎప్పుడూ పసికర్లు రాలేదు, నీకు బి.పి.కానీ, షుగరు కానీ లేవు అన్నాడు. వెంటనే నేను ఒక బాటిల్ రక్తం దానం చేశాను. ఆరు నెలల తర్వాత మరలా రక్తదానం చేశాను. తరువాత భాగము –

ఈ ఆరు నెలలు అస్వస్థత అనుభవముతో సామ్యేలు మానవులయొక్క – అంటే భార్య, పిల్లలు, తమ్ముళ్ళు, చెల్లెల్లు, అక్కలు, స్నేహితులు తోటి మానవులయొక్క ప్రేమలు పూర్తిగా తెలుసుకొన్నాడు.

దేవునితో తనకు కలిగిన అనుభవము, యోబు అనుభవము. నీవు సమస్త క్రియలను చేయగలరనియు, నీవు ఉద్దేశించినది ఏదియు నిష్ఫలము కానేరదని నేనిప్పుడు తెలిసికొంటిని. వినికిడి చేత నిన్ను గూర్చిన వార్త నేను వింటిని అయితే ఇప్పుడు నేను కన్నులారా నిన్ను చూచుచున్నాను. కావున నన్ను నేను అసహించుకొని దూళిలోను బూడిదలోను పడి పశ్చాత్తాపపడుచున్నాను. ఈ వచన అక్షర అనుభవము అయింది.

యోబును సైతాను శోధించాడని అందరు అంటారు. యోబు దగ్గరకి సైతానును ప్రరేపించినది దేవుడైన యెహోవాయే యోబు యదార్ధ వర్తనుడు, న్యాయవంతుడునై దేవుని యందు భయభక్తులు కలిగి చెడుతనము విసర్జిం చినవాడు. భూమి మీద అటువంటి వాడెవడును లేడు అని దేవుడు సాక్ష్యమిచ్చి – యోబును ప్రేమించి ఆత్మీయముగా అతనిని ఆశీర్వదించాలి అనుకొన్నాడు. అయితే అతని ఆత్మీయ స్థితి దేవుని చూడగలిగినంతగా లేదు, అతని ఆత్మీయ స్థితి హెచ్చింపబడుటకు అతనిని దేవుడు ఆత్మలో బలపరచునప్పుడు వచ్చిన శరీరత, మానసిక ఆత్మీయ వేదనకు యోబు ఇలా అన్నాడు. నేను నెమ్మదిగా నుంటిని ఆయన నన్ను ముక్కలు చెక్కలు చేసియున్నాడు. మెడపట్టుకొని విదిలించి నన్ను తుత్తినీయలుగా చేసి యున్నాడు.

**(సశేషం)**

సాక్ష్యము

# మోసం నుండి కాపాడిన యేసయ్య

**శ్రీమతి.రత్నకుమారి, కరీంనగర్.**

దేవుని నామానికి స్తోత్రములు! ఇశ్రాయేలీయులైన తన ప్రజల నిమిత్తము రాజులను గద్దించెను, నిన్ను ముట్టువాడు నా కనుపాపను ముటినట్లే, దేవుడు తన ప్రజలను కాపాడును, ఈ వాక్యములు మన జీవితంలో నేరవేరినట్లైతే మనకు ఎంతో సంతోషం. నా జీవితంలో ప్రభువు నా పట్ల ఎంత శ్రద్ధ కలిగి ఉన్నాడో అనే విశయం నేను అంచనా వెయ్యలేను.

నేను జిల్లా పరిషత్ కరీంనగర్ నందు డెప్యుటేషన్‌లో డ్యూటీ చేయుచుండగా నా మీద విషపు దృష్టి కలిగిన మా పై అధికారి రాజారాంగౌడ్ నేను ఆయనకు లంచం ఇవ్వలేదు, లంచంగా ఎవ్వరికి నేను ఇవ్వను నీకు కానుక ఇస్తాను అని ఉద్యోగం రాక ముందు నేను దేవునితో నిభంధన చేసుకున్నాను. నేను ఆయన (రాజారాంకు) లంచం ఇవ్వనందుకు నా మీద పగనిలిపెను. నాకు ఎలా నష్టము కలిగించాలా అని ఉండేవాడు! నాకు డిప్‌టెషన్ క్యాన్‌సల్ అయినందున నేను ఇబ్రహీంపట్నంలో వెళ్ళి స్కూల్‌లో చేరినా కాని మళ్ళీ సెలవు పెట్టి కరీంనగర్ వచ్చి చుట్టుప్రక్కల స్కూల్స్‌లో డిప్‌టేషన్ కొరకు జిల్లాపరిషత్ నందు అర్జిపెట్టుకున్నాను. నాకు డిప్‌టేషన్ రాకుండా ఆపాలని చూశాడు. దేవుడు అద్భుత రీతిగా మా ఆఫీసర్ దగ్గర ఒక క్రైస్తవ జె.పి.టి.సి. ఉండెను. నా అర్జి చూసి తాను నా సమస్యను అర్ధం చేసుకొని ఈమెకు డిప్‌టేషన్ కరీంనగర్ దగ్గరలో ఏ స్కూల్‌లో ఖాళీ ఉటుందో అక్కడ డిప్‌టేషన్ ఇవ్వండి అని సంతకం చేశాడు.

డిప్‌టేషన్ అంటే ఎప్పుడు కేన్‌సల్ అయ్యేది తెలియదు. అందుకని అసలు ఇబ్రహీంపట్నం నుండి ట్రాన్స్‌ఫర్ చేయించుకోవాలి అని నేను కొంత మందిని సలహా అడిగినాను. మంటిదే ట్రాన్స్‌ఫర్ చేయించుకోండి అన్నారు. ఇన్‌టర్ డిస్టకిట్రాన్స్‌ఫర్ కాని, కరీంనగర్ చుట్టుప్రక్కల మండలాలలోని స్కూల్ కాని ట్రాన్స్‌ఫర్ చేయించుకోవాలి అని అర్జి పెట్టుకున్నాను మా సెక్షన్ క్లర్క్ రాజారాంగౌడ్ ఆయన అన్నారు – మీరు అర్జిపెట్టుకొని మూడు నెలలు సెలవు పెట్టండి అప్పుడు ఖచ్చితంగా మిమ్ములను స్కూల్‌కు బదిలి చేస్తారు – అన్నారు. కొందరిని అడిగితే ఈ విషయం నిజమే అని చెప్పినారు. అందుకని నేను మూడు నెలలు లాంగ్‌లీవ్‌లో ఉన్నాను. మూడు నెలలు తరువాత వెళ్ళి జిల్లాపరిషత్ రిపోర్టు చేశాను. రాజారాం మోసం జరిగేలా చేశాడు. నాకు ఏమని ఉత్తర్యు ఇచ్చాడంటే మీరు తిరిగి ఇబ్రహీంపట్నం స్కూల్‌లోనే ప్రతినియుక్తులు కావలెను అని ఇచ్చాడు. ఆ లెటర్ చూచి ఎంతో ఎడ్చుకున్నాను. మూడు నెలలు జీతం దండగ అయింది. నా ఇన్‌క్రిమెంట్ మూడు నెలలు వెనక్కి వెళ్ళింది.కాని హెడ్‌మాస్టర్ అమ్మ డాక్టర్ సర్టిఫికెట్ తెచ్చుకో మూడు నెలల జీతం ఇచ్చెట్టు చూస్తాను – నీకు టి.బి. కాని, క్యాన్సర్ కాని, గుండెపోటు కాని అని తెచ్చుకో అన్నారు. నేను అన్నాను నా దేవుడు నాకు మంచి ఆరోగ్యం ఇచ్చాడు. నేను అలా అబద్ధం చెప్పి తెచ్చుకోను అని ఆస్ లిఫ్‌క్రింద ఉండి ఇన్‌క్రెమెంట్ వెనక్కి వెళ్ళినా బాధపడలేదు.

మళ్ళీ అదే స్కూల్‌లో నా కుమారుని చదువు నిమిత్తం కరీంనగర్‌లో కుటుంబము కావున ఇబ్రహీంపట్నం కరీంనగర్ తిరగడం తప్పలేదు.

నన్ను ఎన్నో రీతులుగా హింసించడమే మా సెక్షన్ క్లర్క్ డ్యూటీగా పెట్టుకున్నాడు. ఒకసారి అన్‌టర్ డిస్టిర్ ట్రాన్స్‌ఫర్‌లు పెట్టుకొండి అని మాకు లెటరు వచ్చింది. కావన నేను మా ఒంగోలుకి అప్లే చేశాను. అంతా అయిపోయి ఇంక కరీంనగర్ జిల్లా పరిషత్ వాళ్ళు

హైదరాబాదుకు నా అప్లికేషన్ పంపావలసినది. నా సెక్షన్ క్లర్క్ పంపలేదు – మళ్ళీ ట్రాన్స్‌ఫర్లల మీద బ్యాన్ వచ్చిందాక నన్నుతిప్పాడు. కాని పంపలేదు ఎన్నిసార్లు అడిగిన ఏదో చెప్పి తప్పించుకోనేవాడు.

ఒక సారి చాలా బాధ కలిగింది. రోజు బస్సు చార్జీలు, ప్రయాణ బడలిక, ఇంట్లో పని, స్కూల్‌లో పని ఈ ఒత్తిళ్ళతో ఎంతో ప్రభువు సన్నిధిలో ఏడ్చి నన్ను తీసుకో, ఎందుకు నన్ను పట్టించావు, ఈ కష్టలు పడలేను, ఈ ప్రయాణాలు చేయలేను, నన్ను కాపాడు అని ఎంతో విలపించాను.

ఒక రోజు పేపర్లో ఓ న్యూస్ వచ్చింది. ఏంటి అంటే మా సెక్షన్ క్లర్క్ రాజారాంగేడ్‌ను యాన్‌టి కరప్షన్ వాళ్ళు ఆయన్ని పట్టుకొని ఆయన ఆస్తిని సీల్ చేసి ఆయన్ని సస్‌పెండు చేశారు అని పేపర్లో వచ్చింది. దేవుని చేతిలో పడము అనుకుంటారు కొందరు, దేవుని భయం లేనివారు కొందరు, నేను ఉన్నాను న్యాయం చేయుట యెహోవానగు నాకు ఇష్టం అంటున్నాడు ప్రభువు. సరే! రాజారాం చాల పైరవికారు కాబట్టి హైదరాబాదులోని ఆఫీసుల చుట్టు తిరిగి మళ్ళీ ఉద్యోగం తెచ్చుకున్నారు కాని, దేవుడు ఎంత ఆశ్చర్యకరుడు నాకు చేసిన మోసం నేను మర్చిపోయాను. కాని నా ప్రభువు మర్చిపోలేదు. ఆ ఉద్యోగం ఇచ్చిన వాళ్ళు ఆ రాజారాంకు ఫనిష్‌మెంటు ఇచ్చి క్రింద మీరు ఇబ్రహీంపట్నం మండలాఫీసులో జాయిన్ కాగలరని ఆయనకు ఉత్తర్యాలు జారీ చేశారు.

ఆ మండలాఫీలు ఆ స్కూలమ ప్రక్కనే నేను కరీంనగర్ బస్సు ఎక్కెటప్పుడు ఆయన కూడ నా ముందు నుండే వెళ్ళేవాడు.

మన దేవుడు విధవరాలి పక్షముగా వ్యాజ్య మాడువాడు, పరదేశులను కాపాడువాడు.

**(సమాప్తం)**

**11వ పేజి తరువాయి భాగం**

అప్పుడు కాని, అందరూ ఏకమవరట, "ఇదేమైనా పెళ్ళా! మిత్రమా!"

ఆ లెక్కన రేపేవరైనా ఛస్తే ఆ చచ్చేవాడు కూడా తను చచ్చిపోయానని కడసారి చూసిపోదురు రండని తిరిగి తానే చెప్పుకోవాల్సి ఉంటుందన్న మాట. తోటి క్రైస్తవ సహోదరుడు మరణించినా స్పర్ధలతో ఆ కుటుంబాన్ని పరామర్శించలేని రాతి గుండె విశ్వాసులు కూడా ఉన్నారు. అలాంటపుడు ఆ భక్తికి అర్థముందంటావా?

అంతా గమనించిన హాస్పిటల్లోని ఒక క్రైస్తవుడైన డాక్టరు అడిగాడు గాయపడ్డ ఫాదిరిని అయ్యగారు ఎవరెవరో వచ్చివెళ్తున్నారు గాని మీ ఫాదిర్లు ఎవరూ రారేమని. అందుకు ఆ ఫాదిరి నిట్టూరుస్తూ అన్నాడిలా "అయ్య! మేము మందకు ఫాదిరులమే కాని మందకు మాదిరులము కాము" కథ ముగించింది కుర్చీ.

"నిజమే కుర్చీ! నీ వన్నట్టు క్రైస్తవ సోదరుల మధ్య ప్రేమలు ఐక్యతలు లేకపోవడం ఎంతైనా శోచనీయం. ఒకరి బాధల్లో ఒకరు పాలు పంచుకోవడానికి సిద్ధాంతాలు, శాఖాబేధాలు, వ్యక్తిగత స్పర్ధలు అడ్డుగా నిలవడం ఎంత బాధాకరం. ప్రక్క సంఘానికి చెందిన సంఘుస్తుడిని ప్రేమించలేని మనం శత్రువుని ఏం ప్రేమించగలం? దేవుణ్ణి ఎలా సేవించగలం? అంతా ఒక వేషధారణ!" అన్నాను వ్యాకులపడుతూ.

"అంతేకాదు సహోదరుల మధ్య సంఘాల మధ్య ఐక్యత లేకపోబట్టే సాతాను తంత్రాల్ని తిప్పికొట్టలేక పోతున్నాం, అపవాది దాడుల్ని అడ్డుకోలేక పోతున్నాం. సహోదరుల మధ్య ప్రేమ, ఐక్యత పెంపొందేలా ప్రార్థించు మిత్రమా!" అంటూ అభ్యర్థించింది కుర్చీ. అంతలో సంఘారాధన ప్రారంభం కావడం నేను ప్రారంభ కీర్తనతో గొంతు కలపడం జరిగిపోయింది.

(ఇది నా ఎరుకలో జరిగిన ఒక వ్యథార్థ, యదార్థ సంఘటనకు కథా రూపం.)

**(సమాప్తం)**

# యౌవ్వనుల యెడల దేవుని ప్రేమ

శ్రీమతి ఆలూరి నిర్మలా మాత్యుస్, ఒంగోలు

ఒక తల్లి కుమారునికి బైబిల్ ఇచ్చి నీవు ఎక్కడకు వెళ్ళినా ఈ బైబిల్ నీ దగ్గర ఉంచుకో అన్నదట. ఆ కుమారుడు ఎక్కడకు వెళ్ళినా బైబిల్ జేబులో పెట్టుకొని వెళ్ళేవాడట. అతడు సైనికుడు ఒకసారి యుద్ధం ఘోరంగా జరుగుతుందట చాలా మంది సైనికులు కూలిపోతున్నారు. ఈ యువకుడు కూడా పడి ఉన్నాడట. అప్పుడు అతని దగ్గరకు వెళ్ళి చూస్తే అతని జేబులో నుండి ఒక గుండు దూసుకెళ్ళి బైబిల్లో కీర్తనలు 91:7 దగ్గరకు వెళ్ళి ఆగిపోయిందట. అక్కడ బైబిల్ తెరచి చూస్తే, నీ ప్రక్కన వేయిమంది పడినను, నీ కుడిప్రక్క పదివేల మంది కూలినను అపాయము నీ యొద్దకు రాదు అని ఉన్నదట. ఎంత ఆశ్చర్యం? బైబిల్ అతనిని రక్షించింది. దేవునికి స్తోత్రములు. ఆ యువకుడు తన తల్లి చెప్పిన మాటకు విధేయత చూపి, బైబిల్‌ను ప్రేమించి తన దగ్గర ఉంచుకొన్నందు వలననే బ్రతికాడు. మరణము తప్పించుట ప్రభువైన యెహోవా వశము (కీర్తనలు 68 :20)

1. ప్రభువైన యెహోవా నా రక్షణదుర్గము, యుద్ధ దినమున నీవు నాతలను కాయుదువు (కీర్తనలు 140:7)

2. నా ప్రాణము మంటిని హత్తుకొనుచున్నది. నీ వాక్యము చేత నన్ను బ్రతికింపుము. (కీర్తనలు119:25)

3. నీ వాక్యము నన్ను బ్రతికించియున్నది. నా బాధలో ఇదేనాకు నెమ్మది కలిగించు చున్నది. (కీర్తనలు 119:50) పై మూడు వాక్యభాగములు ఆ యువకుని పట్ల నెరవేరెను.

ప్రియమైన తల్లులారా! పైన చెప్పబడిన ఆ తల్లి తన కుమారునికి బైబిలును ఇచ్చి అతని ప్రాణమును, మరణము నుండి రక్షించినది. మనము మన బిడ్డలకు ఏమి ఇస్తున్నాము? వారి పుట్టినరోజుకు విలువైన బంగారు, వెండి వస్తువులను బహుమతిగా ఇస్తున్నాము. కాని (కీర్తనలు 119:72; యోబు 22:25) వాటికంటే ఎంతో విలువైన బైబిల్‌ను ఎప్పుడైనా ఇచ్చామా? ఇప్పటి నుండియైనా మన బిడ్డలకు బైబిల్‌ను బహుమతిగా ఇస్తూ క్రీస్తును వారి హృదయంలో చేర్చుకొని వాక్యానుసారంగా జీవించమని, వారికి ఉపదేశించాలని హృదయ పూర్వకముగా కోరుచున్నాను. యూదులు వారి బిడ్డలకు 12సంవత్సరాలు వచ్చేలోపలే మోషే వ్రాసిన ధర్మశాస్త్రము (ఆదికాండము నుండి ద్వితీయోపదేశ కాండము వరకు) తప్పక అందరి చేత కంఠత చేయించేవారట. మరి ప్రస్తుతం మన 12 సం॥ బిడ్డలు కనీసం 10 ఆజ్ఞలు (నిర్గమకాడం 20:3 –17) బైబిలములోని 66 గ్రంథాలు (ఆదికాండము నుండి ప్రకటన వరకు) వరుసగా కంఠతచెప్పగలరా? ఇప్పటి నుండియైనా కంఠత చేయించుటకు తీర్మానించుకుందాము.

యోహాను 1:1 ఆదియందు వాక్యముండెను. వాక్యము దేవుని యొద్ద ఉండెను. వాక్యము దేవుడైయుండెను.

యోహాను 1:12 ఆ వాక్యమే క్రీస్తు. వాక్యమును ప్రేమించి హృదయంలో ఉంచుకొన్నట్లైన, క్రీస్తును ప్రేమించి హృదయంలో ఉంచుకొన్నట్లే అని గమనించవలయును.

ప్రియమైన యౌవన బిడ్డలారా! ప్రభువు మీయందు ఎంతో ప్రేమగలిగి మీకొరకు బైబిల్‌లో ఎన్నో వాక్యభాగాలు పరిశుద్ధాత్మ ద్వారా వ్రాయించెను. వాటిని గమనించి చూడగలము.

వాటిని చదివి, వాటి ప్రకారం జీవించుటకు తీర్మానించుకొనండి.

సామెతలు 24:22 – నిన్ను కనిన నీ తండ్రి ఉపదేశము అంగీకరించుము.( పైన మనము చదివిన యువకునివలె తల్లి ఉపదేశము కూడా అంగీకరించుము.)

# Discouraged

He was an outstanding Prophet who was called as a young man into the Lords s service. However he did not do the Lord s work all by himself. God gave him another young partner, king Josiah. However Jeremiah is called the weeping prophet and he does it lot.

As a team they tried to reform the country and lead people back to real godliness. But after several years they realized the results were not exactly what they had hoped for. The people did have a certain religiosity, but they lacked a real deep walk with God. Godlessness became more rampant and Jeremiah got into more and more hot water. people even wanted to kill him.

One day young Jeremiah had enough and wanted to quit. That is why he says in Chapter 12 of his book : why does the way of the wicked prosper ? why are all they at ease and thriving who deal very treacherously and deceitfully ? you are near in their mouth and far from their heart. How long must the land mourn, and the grass and herbs of the whole country wither ? Through the wickedness of those who dwell in it, the beasts and the birds are consumed and are swept away.

In other words Jeremiah says : "I am going to throw in the towel and give up."

But God does not agree with him at all. He replies in Jeremiah 12 : 5: If you have racedwith men on fool and they have tired you out, then how can you compete with horses ? And if you take to flight in a land of peace where you feel secure, then what will you do when you tread the tangled maze of jungle, haunted by lions in the swelling of the Jordan?

Ah, finally it dawns on Jeremiah. There is no point in giving up now. there will be more severe attacks in the future, because God has more assignments for me. All the difficulties up until now have just been a fore taste of what is to come. But God will be with me and will help me in the days to come.

Jesus, help me not to give up prematurely. Give me the strength to hang in there and to your ambassador as long as you want me to be.


"commit the WORD to them that commit"

IGM BIBLE COLLEGE

▪ ఉచిత భోజనము, వసతి ▪

C.Th. ఒక సం॥, D.Th.రెండు సం॥లు,

B.Th. మూడుసం॥లు

పరిశుద్ధాత్మ నింపుదలచేత ప్రభువు రాకడ కొరకు సిద్ధపరచుచు, ఉత్తమమైన వేదాంత విద్య అందించుచు, క్రమశిక్షణతో కూడిన జీవిత శైలిని నేర్పించుచున్న వేదాంత కళాశాల.

**బ్రదర్ శీరం ఐజక్,**

**ఐ.జి.యం.బైబిల్ కాలేజ్**

కాకినాడ - 533005

ఫోన్:0844-2375553,

సెల్:9440123523,9959495302

# రెవ. డా॥ మెరియన్ ఓ. బేర్

నేటి తరానికి డా॥ బేర్ ఎవరో అనే విషయం తెలియదు. నేటికి 55 సంవత్సరాల క్రితం దేవుని పిలుపు కలిగి మన దేశానికి వచ్చి మన ప్రజలకు గొప్ప వైద్య సేవలందించిన డాక్టర్. నెల్లూరు రైల్వే ఫీడర్స్ రోడ్డులోని బి.సి. ఆసుపత్రిలో నమ్మకమైన వైద్యసేవలు చేసి, ఆసుపత్రిని అభివృద్ధి పథాన నడిపి, ఆసుపత్రికి మంచి పేరు తెచ్చిన ఒక మంచి డాక్టర్.

అమెరికాలో నెబర్క అనే ప్రాంతంలోని లాంగ్‌పైన్ అనే గ్రామములో డా॥ ఇర్విన్ బేర్, శ్రీమతి అల్‌టా విలియం బేర్ అను దంపతులకు 1927 సం॥ జూలై 24వ తేదిన జన్మించినది. తన 14వ యేట ఆరిగన్ అనే ఊరులోని పోర్టులేండునకు కుటుంబము తరలి వెళ్ళినది. అచ్చటనే హైస్కూల్లో చేరినది. సైన్సు అంటే తనకు ఇష్టం, అందులో కెమిస్ట్రీ అంటే మహా ఇష్టం. తన 14వ సంవత్సరాల వయస్సులోనే యేసుప్రభువుని తన స్వంత రక్షకునిగా విశ్వసించి ముంచడం తీసికొన్నది. వాషింగ్‌టన్ విశ్వ విద్యాలయములో కెమిస్ట్రీ ముఖ్యాంశంగా పట్టబద్రురాలైనది. తను కెమిస్ట్రీలో పి.హెచ్.డి చేయాలని ఎంతో ఉబలాట పడింది. కాని దేవుని నిర్ణయం వేరుగా ఉంది.

దేవుని చిత్త ప్రకారం చికాగోలోని నార్త్ వెస్టన్ మెడికల్ స్కూలుకు వెళ్ళటం జరిగింది. 1950వ సంవత్సరంలో పట్ట బద్రురాలైనది. అక్కడ చదువు తున్నప్పుడు సాయంత్ర సమయములో Moody Bible Institute నకు వెళ్తుండేది. Cook County ఆసుపత్రిలో శిక్షణ తీసికొన్నది. అప్పటిలో ప్రపంచములో అది ఒక పెద్ద ఆసుపత్రి.

1951 సం॥ ABFMS (అమెరికన్ బాప్టిస్టు ఫారిన్ మిషన్ సొసైటి) వారు డా॥ బేర్‌ని మెడికల్ మిషనరీగా భారత దేశానికి పంపుటకు ఏర్పాటు చేసికొన్నారు. 1953 సం॥ మన దేశానికి వచ్చి రామాయపట్నములో తెలుగు నేర్చుకొని, Dr. Arther Boggs పర్యవేక్షణలో Clough Memorial ఒంగోలులో వైద్య పరిచర్యలు చేసి 1954 సం॥B.C Hospital లో పనిచేయుటకు నెల్లూరు వచ్చి తను 1991వ సంవత్సరంలో రిటయిర్ అయ్యే వరకు నెల్లూరులోనే పనిచేసారు.

డా॥ బేర్ ఒక తల్లిగా ప్రేమచూపుటం బట్టి అందరు ఈమెను బేరమ్మ అని పిలుస్తుండేవారు. ఆమె శస్త్రచికిత్సలో పేరు కల్గిన వ్యక్తి. నేడు వైద్యరంగములో ఉన్న అధునాతన పరికరాలు, పద్ధతులు ఆనాడు లేకున్నాను. Cleft lip (మొర్రి పెదము) అంటే రెండుగా చీలిన పెదవిని బాగుచేయటం, గాయాలు బాగుచెయ్యటం, పెద్ద పెద్ద గడ్డలు, అల్సర్స్ మొదలగు శస్త్రచికిత్సలు ఎన్నో విజయవంతంగా నిర్వహించారు. ఈమె హస్తవాసి మంచిదని రోగుల నమ్మకం. ఆమె డి.ఓ.కి అంటే డాక్టర్స్ ఆఫీసుకు వచ్చే ముందు ఉదయకాల ప్రార్థనలు ఆహారమ్మేది. డి.ఓ.లో దాదాపు ఒక్క గంట వరకు ఉండి రోగులను చూచేవారు. ఆఫీసు, ఆర్థిక లెక్కలలో బహు జాగ్రత్తగా ఉండేవారు. ఆమె చికత్స విధానం – రోగికి తన రోగం విషయం కుండబద్దలు కొట్టినట్లు చెప్పటం, తక్కువ వెలగల మందులు వ్రాయటం, పేదలకు ఉచితంగా చికిత్సలు చేయటం. బేరమ్మ తన 38వ సం॥ మనదేశములో చేసిన సేవా అనుభవాలను తను వ్రాసిన Medicine and Miracles Amid the Multitudes అనే పుస్తకము చదివితే తను చేసిన సేవ కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుంది. ఆమెను గౌరవించి ప్రేమించిన వారు కొందరు ఆమె జన్మదినం ప్రతి సంవత్సరం జూలై 24వ తేది జరుపుకోవడం ఆనవాయితి అయింది. వీరు 81 సంవత్సరాల వయస్సులో కూడా సంపూర్ణ ఆరోగ్యం కలిగి అమెరికాలో పోర్టులాండ్‌లో తన స్థానిక సంఘములో సహాయం చేస్తూ. యువకుల కొరకు సేవ చేస్తున్నారు. వీరు నెల్లూరు, బి.సి. ఆసుపత్రిలో చేసిన వైద్య, సువార్త సేవలు మరువలేనివి, వీరికి బాప్టీస్టు క్రైస్తవులు ఋణపడి యున్నారు.

**ఆహ్వానము.**

2010 సంవత్సరము జూలై నెల ఆదివారం ఉదయం పది గంటలకు నెల్లూరు బాప్టిస్టు క్రిష్టియన్ హాస్పిటల్ ఆవరణంలో రెవ. డా॥ మారియన్ ఒ బేరి గారి 85వ జన్మదిన వేడుకలకు అందరికి ఆహ్వానము.

**కె.జె.డబ్ల్యూ. జయకుమార్**

# అచంచల విశ్వాసం

పింగళి పాండు రంగరావు నెల్లూరు.

ఈ లోకంలో ప్రతి జీవికి ఒక పరమార్ధం ఉంది. ఏ ప్రయోజనాన్ని ఆశించకుండా దేవుడు ఈ విశిష్ట మానవజాతిని సృజించలేదు. ఆ తేజోమూర్తి ప్రతి జీవిలోనూ అనుక్షణం వెలుగుతూనే ఉన్నాడు. తాను సృజించిన జీవి ఈ లోక కల్మశాల్ని ఛేదించుకుని, మళ్ళీ తన ఆలింగనంలో ఒదిగి, విశ్రమించాలనేదే ఆయన సంకల్పం.

సరిగ్గా ఈ అవగాహనలో ప్రయాణించిన నా జీవితంలో నాకు ప్రసాదించబడిన విజయాలన్నింటికి దైవ కృపలో నా దృఢ విశ్వాసమే, ఆరాదనా భావనే మూలా ధారమని నేను నమ్ముతాను. విశ్వాసమనే మహత్తర పునాది అనివార్యం. ఈ పునాది మీదనే అనన్య భక్తి నిలబడి ఉండేది. అపుడే దైవకృప మనయందు అక్షరమై నిలుస్తుంది. యాభై సంవత్సరాలు వెనుదిరిగి నా జీవిత మలుపును గమనించా. ఆనాటి నా అనారోగ్యం నన్ను ఎంత కృంగ దీసిందో చెప్పలేను. భౌతిక చికిత్సల కతీతమైన ఓ దివ్యశక్తి నన్ను పునరుజ్జీవునిగా చేసింది. ఇది సత్యం. 1960 సం॥లో కీ॥శే॥ డా॥ రవివర్మ గారు నాకు ఏ.బి.యం. హైస్కూలులో ఉద్యోగం ఇవ్వడంతో నా జీవిత గమనమే దైవ కృపకు సాక్ష్యంగా నిలిచింది. ఇక్కడి నుండి సంభవించిన అనూహ్య అసాధారణ సానుకూల పరిణామాలన్నీ కూడా ఆయన కృపాఫలమే అని నేను పరిపూర్ణంగా విశ్వసిస్తున్నాను. యేసుప్రభువే నన్ను తన వద్దకు పిలుచుకున్నాడు, స్వస్థత నిచ్చాడు, జీవన భృతి కల్పించాడు. నా దయనీయ స్థితిని తొలగించి, అనేక ప్రమాదాల నుండి కాపాడి, డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్‌గా అత్యున్నత పదవినీ ప్రసాదించాడు. ఆ దివ్యమూర్తి కృపతోనే ఇవి సాధ్యమైనాయి. ఈ కాలంలోనే, దైవ ప్రేరితులైన నా ప్రియ క్రీస్తు సంఘం నన్నెంతగానో ప్రేమించింది. ఆదరించింది. ఆపదల్లో తోడునీడై నిలిచింది. నన్ను ఎంతో గౌరవభావంతో తన హృదయంలో నిలుపుకుంది. క్రీస్తు పరిశుద్ధ సేవకులే ఇతరుల పట్ల ఇంతటి ప్రేమ, కరుణ, ప్రభువు గౌరవం కలిగి ఉంటారు. దైవసేవలో తమ జీవితాల్ని పునీతం చేసుకొన్న మహా మాన్యుల సాంగత్యం నాకు లభించింది. విశ్వాసం అచంచలమైంది. నా ప్రియ యేసుప్రభువు సంఘానికి నేను జీవితాంతం ఋణపడి ఉంటాను. ఈ విధంగా నన్ను దీవించిన, నేను ప్రేమించిన సంఘానికి, ఆయన కృప వల్ల నా శక్తిమేర సాయపడినాననే భావంతో జీవిస్తున్నాను. అందరికీ నా వందనములు.

ఈ సందర్భంలో ఆ దివ్వ పురుషుని స్మరించు కోవడం అవసరమై ఉంది. యేసుప్రభువు, మహూన్నత ధర్మోపదేశాలు మానవాళికి వెలుగుబాటలై నిలిచాయి. ఆయన స్వస్వరూపాన్ని గుర్తించిన తర్వాత దేవుని ప్రార్ధనా పూర్వకంగా మూడు వరాలు కోరుకుంటాడు.

మొదటిది – దేవా! దీనుల సేవలో నన్ను సత్యమార్గంలోనే ప్రవేశపెట్టు.

రెండవది – "అసూయాపరులు నన్ను ఎన్ని చిత్ర హింసలు పెట్టినా, నాకు శాంతచిత్తాన్ని" ప్రసాదించు దేవా!

మూడవది – "నీ ఆనందమే నా ఆనందం, నీవు స్వరూపుడవు, నీ స్వరూపముతో నన్ను చేశావు, కనుక నేను స్వరూపుడను, నీవు పూర్ణుడవు, కనుక నేను పూర్ణుడను. నీ సేవకే నా జీవితం" అర్పితం కావాలి. యేసు మొదట "I am the messenger of God" అని, తర్వాత "I am the son of God" అని, చివరగా"I and my Father are one" అంటూ తన సంపూర్ణ దైవత్వాన్ని లోకానికి ప్రకటించి, తన దివ్య ప్రవచనాల ద్వారా మానవాళికి మోక్ష మార్గాన్ని ప్రసాదించాడు. దైవజ్ఞానం ఆచరణలో ఫలిస్తే సర్వమూ ఏకమే. "కనుక ఆ కరుణామూర్తిలో దృఢ విశ్వాసముంచి, నిర్మల భక్తితో ఆరాధించాలి, ప్రాముఖ్యమైన ఆయన రెండు అభయాల్ని నేను సదా!" స్మరించుకుంటూ ఉంటాను. అవి, ఇవి – "నా కృప నీకు చాలును" **(11.కొరింథీ 12:9)** "నిశ్చయముగా నేను నిన్ను ఆశీర్వదింతును. **(హెబ్రీ 6:14)** కనుక "ప్రభూ! నీ కృప నాకు చాలును" ఇదే నా అనుదిన ప్రార్ధనగా! ఉంది.

**(సమాప్తం)**

# రెవ. డేవిడ్ డౌని

డౌని దంపతులు క్రీ.శ. 1873 నవంబరు 25న మద్రాసురేవుకు చేరుకున్నారు. ఆ రోజుల్లో, మద్రాసురేవు ఇంకా నిర్మింపబడియుండలేదు. కాబట్టి, డౌని, ఆయన భార్య ఎంతో శ్రమపడి ఒక చిన్న పడవపై తీరం చేరుకున్నారు. వారిని ఆహ్వానించి, వారికి సహాయపడాలని నెల్లూరు నుండి వచ్చిన పాస్టర్ కనకయ్యకు వీరే సహాపడవలసి వచ్చింది. డౌని ఆయన భార్య ఆని హెర్బిడౌని మద్రాసులో మిసెస్ ఈటన్ బోర్డింగ్ హౌస్‌లో బడచేశారు. (తర్వాత అది క్లారెన్స్ హోటల్‌గా మార్చబడింది) డౌని దంపతులు మద్రాసులో వారం రోజులు ఉండి తమకు కావలసిన వస్తువులు, బట్టలు, ఫర్నిచరు కొన్నారు.

ఒక రోజు పాస్టరు కనకయ్య వచ్చి నెల్లూరు వెళ్ళడానికి ఎడ్లబండ్లు సిద్ధంగా ఉన్నాయని చెప్పాడు. 19వ శతాబ్ధపు ఉత్తరార్ధంలో మద్రాలునుండి నెల్లూరుకు రెండు విధాలుగా ప్రయాణం చేసేవారు.

1. సగం దూరం, అనగా సూళ్ళూరుపేట వరకు 48 మైళ్ళు కాలువలో పడవ ద్వారా, మిగిలిన 60 మైళ్ళు రోడ్డుమార్గంలో ఎడ్లబండ్ల మీద.

2. పూర్తిదూరం, అనగా 108 మైళ్ళు ఎడ్లబండ్ల ద్వారా (1840లో శామ్యూలు డే దొర తన భార్యా పిల్లలతో సగం దూరం పడవపై, మిగిలిన సగం ఎడ్లబండ్లు పల్లకీలపై 5 పగళ్ళు, 6 రాత్రులు ప్రయాణం చేసి నెల్లూరు చేరుకొన్నాడు).

బకింగ్‌హాం కాలువ త్రవ్విన తర్వాత ప్రయాణ సమయం 48 గంటలు తగ్గిపోయింది. కాలువ నెల్లూరుకు 16 మైళ్ళ దూరంలో ఉంది. అక్కడి వరకు పడవలో ప్రయాణించి, అక్కడి నుండి నెల్లూరు వచ్చేవారు. 1900 సంవత్సరం మద్రాసు, కలకత్తా రైలుమార్గం వేయబడిన తర్వాత ప్రయాణ సమయం బాగా తగ్గిపోయింది.

కొంత శ్రమ అనిపించినా మద్రాసు నుండి నెల్లూరు వరకు ఎడ్లబండ్లలోనే ప్రయాణించాలని డౌని దంపతులు నిర్ణయించుకున్నారు. అప్పుడు మధ్యలో పడవల్లో నుండి బండ్లలోకి మారే అవసరం ఉండదు. అయిదు ఎడ్లబండ్లు వాటిని లాగడానికి అయిదు జతల ఎడ్లు సిద్ధంగా ఉన్నాయి. ఒక బండిలో డౌని దంపతులు, రెండువ దాంట్లో కనకయ్య ఎక్కారు. మిగిలిన మూడు బండ్లలో సామాన్లు ఉన్నాయి. బండ్లలోపల చాలా ఎత్తుగా ఎండుగడ్డి వేయబడి ఉంది. గడ్డిమూలంగా కూర్చొనడానికి మెత్తగా, సౌకర్యంగా ఉంది. అయితే ఆ గడ్డి ప్రయాణీకుల కొరకు కాదని, మార్గంలో ఎద్దులమేత కోసం ఉంచారని డౌని దంపతులు ప్రయాణంలో తెలుసుకొన్నారు.

ఎందుకంటే నెల్లూరు చేరేసరికి బండ్లలో వేసిన గడ్డి అంతా తరిగిపోయింది. క్రింద ఉన్న తడిక మాత్రమే మిగిలింది. మార్గమధ్యలో, ఒక రహదారి బంగ్లాలో ప్లేట్లు లేనందున, అందరూ చపాతీలనే ప్లేట్లుగా భావించి, వాటిపైన అన్నము, కూరలు వేసుకొని తిన్నారు. చివర్న ప్లేట్లును (చపాతీలను) కూడ తిన్నారు. వాళ్ళు నాలుగు పగళ్ళు, అయిదు రాత్రులు ప్రయాణం చేశారు. నెల్లూరు 10 మైళ్ళ దూరంలో ఉండగా జువెట్‌దొర పంపిన గుర్రపు బగ్గీ (రథంవంటి బండి) వచ్చింది. డౌని దంపతులు దానిపై ఎక్కి క్రీ.శ. 1873 డిసెంబరు 10 తెల్లవారుజామున 3 గంటలకు నెల్లూరు చేరారు. జువెట్‌దొర వాళ్ళను సాదరంగా ఆహ్వానించాడు. “మంచిది, మీరు వచ్చారు. చాలా సంతోషం దేవునికి వందనాలు, మీకేమైనా కావాలా?” అని అడిగాడు.

అందుకు సమాధానంగా డౌని “ఇప్పుడు మాకేమీ వద్దు. పూర్తిగా అలసిపోయాము. ముందు బాగా నిద్రపోవాలి” అని చెప్పి తమకోసం కేటాయించిన గదిలోకి వెళ్ళాడు. డౌని దంపతులు కొన్ని గంటలపాటు ప్రశాంతంగా నిద్రపోయారు.

ఉదయం 10 గంటల సమయం డౌని, ఆయన భార్య అల్పాహారం సేవించి బయటికి వచ్చారు. వరండాలో

ఉన్న నెల్లూరు బోధకులు, క్రైస్తవులు వాళ్ళకు అభివాదం చేశారు. డౌని దంపతులు క్షేమంగా గమ్యం చేరినందుకు అందరూ చాలా సంతోషించారు. ఇండియాలో మిషనరీలుగా చేరినవారు మొట్టమొదట చేయవలసిన పని స్థానికుల భాష (తెలుగు) నేర్చుకోవడం అలా నేర్చుకోవాలనే నియమం ఏది లేదు, కాని స్థానికుల భాష నేర్చుకోవడం వల్ల ఒకరి అభిప్రాయాలు మరొకరు సులభంగా గ్రహించే అవకాశం కలుగుతుంది. డౌని ఒక మున్షీ ద్వారా తెలుగు నేర్చుకొనడం ప్రారంభించాడు. కాని ఈ పని క్రమంగా కొనసాగలేదు. అందుకు మొదటి కారణం జూవెట్‌దొర సెలవుపై వెళ్తూ మిషన్ బాధ్యతలు డౌనీకి అప్పగించాడు. రెండవ కారణం మిషన్ ట్రెజరర్ (ఖజానాదారుడు) పనికూడ డౌనికి అప్పగించ బడింది.

డౌని అమెరికాలో పెద్ద షాపులో జమాఖర్చులు వ్రాసేపని చేసివున్నాడని తెలుసుకొన్ని జూవెట్‌దొర మిషన్ వారకి వ్రాసి, ట్రెజరర్ బాధ్యతలు కూడ డౌని పై ఉంచాడు. డౌని మిషన్ ట్రెజరర్‌గా 41 సంవత్సరాలు ఎంతో గొప్పసేవ చేశాడు. ఏ ఇతర మిషనరీ ట్రెజరరు పనిని ఇంత సుదీర్ఘకాలం, ఇంత నేర్పుతో చేయలేదు.

పై రెండు కారణాల వల్ల డౌని తెలుగు భాషను కొంత నిదానంగా నేర్చుకొన్నాడు. మూడు సంవత్సరాలు గడిచిన తర్వాత ఆయన తెలుగులో తన మొదటి ప్రసంగం చేశాడు. అప్పటి వరకు చిన్న చిన్న సభల్లో, నందే స్కూల్‌లో మాట్లాడటం జరిగింది.

మిషనరీ జీవితంలో గ్రామాలు తిరగడం, ప్రజలతో మాట్లాడడం, వారికి క్రీస్తు బోధనలు, ఆయన చేసిన అద్భుతాలు వివరించడం అత్యంత ప్రాముఖ్యమైన విషయము. మిషనరీలు ఎంత ఎక్కువగా ప్రయాణాలు చేస్తే, అంత మంచి ఫలితాలు ఉంటాయి. అయితే డౌని తాను మిషన్ ట్రెజర్‌ర అయినందున ఎక్కువ ముసాపురులు. (సువార్త యాత్రలు) చేయలేకపోయానని తన జీవితచరిత్రలో వ్రాసుకొన్నాడు. అంతేగాక డౌనికి అప్పగించిన ప్రాంతం విస్తీర్ణంలో చాలా పెద్దది. అన్ని గ్రామాలు ఒక్కసారి దర్శించి, వాక్యం బోధించాలంటే మూడు సంవత్సరాల సమయం పడుతుంది. ఆ రోజుల్లో బస్సులు, కార్లవంటి వాహనాలు లేవు, రహదార్లు కూడా సరిగా లేవు. ది లోన్ స్టార్- ది హిస్టరి ఆఫ్ ది తెలుగు మిషన్ ఆఫ్ ది అమెరికన్ బాప్టిస్ట్ మిషనరి విజన్ అనే పుస్తకం వ్రాశారు.

**(సమాప్తం)**

# యేసుప్రభువు

1. దేవునియందు విశ్వాసముంచిన వారందరు యేకమై వుండాలని ప్రార్ధనచేస్తున్నారు.

2. అందరూ కాపాడబడాలని ప్రతి కీడు నుండి కాపాడబడాలని,

3. క్రీస్తు దినమందు నిర్దోషులుగా ఉండాలని, పరిశుద్ధులుగా ఉండాలని,

4. సాతాను మనల్ని జల్లించటానికి వచ్చినప్పుడు మనము విశ్వాసములో తప్పిపోకుండా కాపాడబడాలని,

– తండ్రి కుడి పార్శ్వమున వుండి మన కొరకు ప్రార్ధించుచున్నారు.

**సేకరణ**
**డి. అబ్రహాంశామ్యూల్ శర్మ ,**
**రిటైర్డు రైల్వే చీఫ్ కంట్రోలర్ ,**
**నిడుబ్రోలు .**

**ప్రసంగములు పత్రికలో ప్రచురణ కొరకు పంపవద్దు**

సాక్ష్యము

# అల్ఫా ఓమెగా

బి.ఎ. విజయం బేస్తవారిపేట.

యెహోవా దేవుడు తూర్పున ఏదేనులో ఒక తోట వేశాడని, అది బహు అందంగా ఉంటుందని, ఆదాము, హవ్వలకు నిలయమని, వ్యవసాయమునకు యోగ్యమైనదని అనేక విషయాలు ఆ తోట గురించి వింటుంటే ఒక్కసారి ఆ తోటను ప్రత్యక్షంగా చూస్తే ఎంత బాగుండు అనే కోరిక కలగటం సహజం – అయితే ఆ అదృష్టం అందరికి రాదు. ఎవరికో కొందరు అదృష్టవంతులకు మాత్రమే అలాంటి భాగ్యం కలుగుతుంది.

నేనైతే యెహోవ దేవుడు వేసిన ఏదేను తోటను చూడులేదు. కాని, ప్రస్తుతం ప్రకాశం జిల్లా బేస్తవారపేట గ్రామంలో మన పూర్వీకులు వేసి పెంచిన ఏదేను తోటలాంటి ఎ.బి.యం. కాంపౌండును, దానివైభవాలను ప్రత్యక్షంగా చూచి ఆనందించిన వారిలో నేను ఒకన్ని. ఆ నాటి ఎ.బి.యం. కాంపౌండు వైభవాలను, అప్పటి మిషనెరీయుల సేవలను, వారి త్యాగనిరతిని, మన పూర్వీకుల నీతి నిజాయితీలను, ఈ తరము వారికి తెలియ జేయుటకో ఏమో కాని దేవుడు నన్నింకా బ్రతికించి ఉంచాడు ఆయనకే స్తోత్రములు. “దేవా, వచ్చు తరమునకు నీ బహు బలమును గూర్చియు, పుట్టబోవు వారికందరికి నీ శౌర్యమును గూర్చియు, నేను తెలియజెప్పునట్లు తల నెరసిన వృద్ధుడనైయుండు వరకు నన్ను విడువకుము” (కీ. 71:18)

బేస్తవారపేటలోని ఎ.బి.యం. కాంపౌండు విస్తీర్ణం షుమారు డెభై అయిదు ఎకరాలు, బాప్టిస్టు పొల సమాజము లన్నింటిలో రామాయపట్నం వేదాంత పాఠశాల కాంపౌండు విస్తీర్ణం ఎకరాలు అని పెద్దలు చెబుతారు. ఆ ప్రకారంగా చూస్తే బేస్తవారపేట ఎ.బి.యం. కాంపౌండు డెభై ఎకరాలతో రెండవస్థానంలో నిలుస్తుంది. ఈ స్థలం చుట్టు రాతితో గట్టి ప్రహరి గోడను నిర్మించి బయటనుండి మనుష్యులు కాని, పశువులు గాని లోపలికి రాకుండ కట్టు దిట్టమైన భద్రత కలిగియుంది. ఈ కాంపౌడులోపల పదహారు పెద్ద కట్టడాలు, అనగా దొరగారి బంగ్లాలు రెండు, బోర్డింగ్ హోంలు రెండు, హాస్టలు భవనములు రెండు, వార్డన్ గారల క్వార్టర్సు మూడు, పాఠశాల భవనములు రెండు, వ్యవసాయ దారుల గృహాలు రెండు, టీచర్సు ట్రైనింగు స్కూలు భవనం ఒకటి, చర్చి భవనం ఒకటి, పాస్టర్ల విశ్రాంతి గృహము ఒకటి, వెరశి పదహారు పెద్దపెద్ద కట్టడాలు ఈ విశాల ప్రదేశమంతా విస్తరించి ఉన్నవి. ఈ బిల్డింగులన్నింటిని కలుపుకుంటు ఉత్తర దక్షణంగా వెడల్పు రోడ్లు, ఈ రోడ్లకు యిరువైపల దారి పొడవునా వేపచెట్లు ఉండి అనినాడు అశోకుడు రోడ్లకు యిరువైపుల చెట్లు నాటించెను, అనే చరిత్రిక సత్యాలను గుర్తుచేసేవిగా ఉండేవి. కాంపౌండు లోపల కూడా వంద వేపచెట్లు, బాలికల బోర్డింగ్‌హోం దగ్గర షుమారు నలపై చింతచెట్లు, వీటన్నింటినీ మించి దొరగారి బంగ్లాకు ఉత్తరంగా రెండు ఎకరాలస్థలంలో పెంచిన పండ్లతోటలు చూపరులను ఆకర్షించటమే కాకుండా ఇది మిషనెరీ బంగ్లాయేనా లేక ఉద్యానవనమా అన్నంత భ్రమ కలిగించేది. ఈ ఎ.బి.యం. కాంపౌండును “బంగ్ల” అని పిలవటం ఇప్పటికి ఈప్రాంత ప్రజలకు అలవాటు ఇక్కడ నుండే కర్నూలు, కనిగిరి, ఒంగోలు, మార్కాపురం వెళ్ళు రహదారి కూడలిని ఇప్పటికి బంగ్ల మోటు అంటారే కాని జంక్షన్ అని సాధారణంగా పిలువరు. కాంపౌండుకు పడమటి వైపు సున్నపుగానుగ దగ్గర ఉన్న పెద్ద చింతచెట్టు, చర్చికి ట్రైనింగు స్కూలుకు మధ్యన ఉన్న రెండు చింత చెట్లు ఒకదాని ప్రక్కన ఒకటి ఉండి మహా వృక్షాలుగా ఎదిగి సూర్యరశ్మి నేలను తాకరాదేమో అన్నంత పిల్లలకోసం వచ్చిన వారి తల్లి దండ్రులు కాని, మరి యే ఇతర సందర్శకులు కాని వస్తే ఈ చెట్లు క్రిందనే నేలమీద గడ్డిలో పడుకొని విశ్రాంతి తీసికొని వెళ్ళటం ఆనవాయితీ. అలా వచ్చి వెళ్ళేవారు సాధారణంగా చెప్పే మాట ఏమిటో తెలుసా? “ఈ బంగ్ల బావి నీరు త్రాగి యిక్కడి గాలిని పీల్చుకుంటే చాలు ఎంతలావు అలసటయైనా, ఎంత బడలిక యైన చేతితో తీసిపారవేసినంత హాయిగా, ఆనందంగా ఉంటుందయ్యా” అని.

ఈ ఎ.బి.యం. కాంపౌండులోని ప్రతిచెట్టును, ప్రతి పుట్టను గురించి వ్రాయనవసరం లేదు. అయినా

ఎందుకు వ్రాస్తున్నాను అంటే ఈ బేస్తవారపేట ఎ.బి.యం. బోర్డింగులలో బ్రతికి ఇక్కడి పాఠశాలలో చదివి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులుగా తర్ఫీదు నొంది దేవుని కృపలో వర్ధిల్లుచున్న వారు కొన్ని వేల సంఖ్యలో ఉన్నారు. వారిలో కొందరు పదవీ విరమణ చేసియుండవచ్చు కాని వారి సంతానం, మనమ సంతానం వారు లక్షలో కాక పోయిన వేల సంఖ్యలో మాత్రం తప్పక ఉంటారు. ఆ వేల సంఖ్యల్లోని ఏ ఒక్కరైనా ఈ వ్యాసాన్ని చదవటం సంభవిస్తే చదివినంత సేపు వారు కూడా గతాన్ని గుర్తుచేసుకుంటు తప్పక ఆనందిస్తారు. అలా ఏ ఒక్కరికైనా ఆనందం కలుగ చేయగలిగితే నా వ్రాతలకు ఫలితం దక్కినట్లే అందుకే శ్రమ అయిన వ్రాస్తున్నాను.

బేస్తవారపేట ఎ.బి.యం. మిషన్ కాంపౌండులో పనిచేసిన ఆనాటి మిషనెరీలలో రెవ. ఎఫ్.జి. క్రిష్టన్ సన్ దొరగారు ఒకరు. ఆయన స్వహతాగ బి.యస్. చదివినవారు కనుక బేస్తవారపేట ఎ.బి.యం. కాంపౌండులోని డెభై అయిదు ఎకరాల సారవంతమైన భూమిని చూచే సరికి ఆయనలో దాగివున్న కర్షకుడు ఒక్కసారిగా మేల్కొని ఆయనను వ్యవసాయ పట్ల ఆకర్షితుడయ్యేలా చేశాడు. దొరగారికి తోడు ఇక్కడే వ్యవసాయ దారులుగా పనిచేస్తున్న శ్రీ బూదాల పేతురు ఆయన కుమారుడు శ్రీ బూదాల జార్జి, తోటమాలిగా పనిచేయుచున్న శ్రీ తాతపూడి జాన్‌గారలు కూడా రెట్టించిన ఉత్సాహంతో పనిచేయటం ప్రారంభించారు. ఫలితంగా మెట్టపైరులైన జొన్న, సజ్జ, కొర్ర, కంది మొదలగు పంటలకు మాత్రమే అనువైన ఈ పొలాల్లో పైన చెప్పిన మెట్టపైరులే కూకుండా, మోట బావి నుండి లభించు నీటి సౌకర్యంతో వరి, గోధుమ కూడా పండించారు. అలాగే దొరగారి బంగ్లకు ఉత్తరంగా ఉన్న రెండు ఎకరాల స్థలంలో పండ్ల తోటలు సాగుచేశారు. ముఖ్యంగా ఈ పండ్లతోటల్లో సీతాఫలాలు, సపోట, జామ, బత్తాయి, బొప్పాయి మొదలగు పండ్లు పండించి, పళ్ళను బోర్డింగు హోంలో ఉండి చదువుకుంటున్న అనాథ బాలబాలికలకు భోజనంతోపాటు ఇచ్చేవారు. అనాథ బిడ్డలు ఆ పళ్ళు తిని ఆనందిస్తూ ఉంటే క్రిష్టన్ సన్ దొర, దొరసానమ్మ గారలు తామే తిని తృప్తి చెందినంతగా ఆనందించేవారు. కారణం రెవ. ఎఫ్.జి. క్రిష్టన్ సన్ దంపతులకు సంతానం లేకపోవటమే. ఆ మిషనెరీ తల్లిదండ్రులకు ఈ అనాథ బాలబాలికలే తమ బిడ్డలుగా భావించేవారు. అందువలన బేస్తవారపేట ఎ.బి.యం. కాంపౌండులోని చెట్లను, పొలాలను, పండ్ల తోటలను, ఖాళీ స్థలాల్లో మోకాళ్ళ ఎత్తువరకు పెరిగిన పచ్చటి గడ్డిని, వీటన్నింటినీ చూస్తుంటే ఆదియందు యెహోవాదేవుడు చేసిన ఏదేను తోట ఇలా ఉంటుందేమో అనిపించేది.

దొరగారి బంగ్లాకు కుడిచేతివైపు నైరుతి దిశగా షుమారు రెండు వందల మంది అనాథ బాలికలు నివసిస్తున్న బోర్డింగ్ హోం, ఎడమ చేతివైపు రెండు వందల మంది అనాథబాలురు నివశిస్తున్న బోర్డింగ్ హోం, వెనుక వైపు వంద మంది అనాథ బాలురు నివసిస్తున్న బోర్డింగ్ హోం, వెనుక వైపు వంద మంది ఉపాధ్యాయ శిక్షణ పొందు చున్నవారు నివశించే హాస్టలు గదులు, ఉపాధ్యాయులు నివశించే ఇండ్లు వీటన్నింటితో బేస్తవారపేట ఎ.బి.యం. కాంపౌండు యిరవైనాలుగు గంటలు ఆనందంగా కన్పిస్తూ ఉండేది.

అరవై సంవత్సరాల క్రితం బేస్తవారిపేట ఒకచిన్న కుగ్రామమే. ఎ.బి.యం. కాంపౌండు ఊరికి కూతవేటు దూరంలో ఉండేది. ప్రతిరోజు ఉదయం ఐదు గంటలకే బోర్డింగ్ హోముల్లో ఉండే పిల్లలందరు షుమారు నాలుగు వందల మంది ఒక్కసారిగా "మేలుకొనరే మీ మనంబుల మేలిమిగ మీ మేర దప్పక పాలు మాలక లేచి దేవుని పాదములు పూజింప గ్రక్కున" (ఆం.కీ.41) అని వారు పాడే మేల్కొలుపు పాలు యిప్పటి నా చెవులో మారు మ్రోగుతూనే ఉంటుంది. అప్పట్లో మా ఊరి వారందరికి కూడా ఈ పాటే మేలుకొలుపు. ఈ పాట విన్నాకనే మా గ్రామంలోని ప్రజలు లేచి తమ దినచర్యలను ఆరంభిస్తారు. ఆ రోజుల్లో మా ఊరిలో మసీదు లేదు. అయితే ఇప్పుడు ఉదయం ఐదు గంటలకు మహమ్మదీయ సోదరులు మసీదుకు వెళ్ళి "అల్లాహో అక్బర్ " అని హజా యిస్తుంటే మా ఊరిలో యింకా జీవించివున్న నాలాంటి పాతకాలపు వాళ్ళు ఆనాటి మేలుకొలుపు పాట గుర్తుకొస్తూ ఉంది అంటూ గతాన్ని తలచుకొని ఆనందిస్తూ ఉంటారు.

(ఇంకా ఉంది)

# సువార్తలలోని యేసు కథ



యేసుప్రభువు ఆలయ ప్రతిష్టపండుగకు వచ్చి నప్పుడు ఆలయ ఆవరణములో తూర్పుతట్టున ఉన్న సొలోమోను మండపము దగ్గర వాక్యము చెపుతున్నాడు. క్రీస్తు పూర్వం 586లో బబులోను వారు ఆలయాన్ని నేలమట్టం చేసినప్పుడు నిలచినది ఈ మండపమే. "ఆయన శత్రువులు ఆయన చుట్టు మూగారు" నీవు మమ్ముల్ని ఎంతకాలం సందేహంలో ఉంచుతావు నీవు క్రీస్తువైనట్లయితే దాచకుండా చెప్పు అన్నారు.

యేసు – ఆ విషయం నేను ఇదివరకే చెప్పాను. కాని మీరు నమ్మటంలేదు. మరలా వెనుకవైపున ఉన్న ఓ చిన్న గుంపును చూస్తూ – "నా తండ్రి పేరట నేను చేస్తున్న అద్భుతాలే నేను ఎవరిన్ని అని దానికి రుజువు" కాని మీరు నా మందకు చెందినవాళ్ళు కారు, కాబట్టి నన్ను విశ్వసించ లేదు అన్నాడు.

యేసు సొలోమోను మండపము దగ్గర ఉన్నాడని తెలుసుకొనిన వారందరు వస్తున్నారు. "గుంపు పెద్దది" అవుతుంది.

నా గొఱ్ఱెలు నా మాటలు గుర్తిస్తాయి. నాకు వాటిని గురించి తెలుసు. అవి నన్ను అనుసరిస్తాయి అని తన శిష్యుల వైపు చూచాడు. నేను వాటికి నిత్యజీవము నిస్తాను, అవి ఎన్నటికి మరణించవు, వాటిని నా నుండి ఎవరూ తీసికొనిపోయిలేరు అని ఆకాశము వైపు కన్నులెత్తి వాటిని నాకిచ్చిన నా తండ్రి అందరికన్నా గొప్పవాడు. నా తండ్రి అండ నుండి వాటిని ఎవరూ తీసికొనిపోలేరు అని అందరి వైపు ఒక్కొక్కరినిగా చూస్తూ "నేనును తండ్రియును యేకమై యున్నాము" అన్నాడు.

ఈమాట చెప్పటం ద్వారా వారికి ఆయన ఖచ్చితమైన జవాబు ఆయనే మెస్సయ్య – అని చెప్పాడు. కాని వారు కోరుకొంటున్న, ఊహిస్తున్న మెస్సయ్య కాదు. వాళ్ళు ఊహించిన మెస్సయ్యవలె ఉండాలని వాళ్ళతో పూజించబడాలని ఆయన కోరుకోడు – ఎప్పుడో నూట అరవై సంవత్సరాల క్రితం ఈ ఆలయాన్ని శుద్ధిచేసిన మెకబీస్ జాన్ (జాన్ హెర్కెనస్) వలెకాదు యూదులు ఇప్పటికి వాళ్ళ కథనాయకుడు జాన్ హెర్కెనస్ అంటారు. అతని జ్ఞాపకార్ధమే ఈ ఆలయ ప్రతిష్ట పండుగ.

ఈయన నిజమైన మెస్సయ్య – దేవదేవుని కుమారుడు ఈ మాటతో వాళ్ళలో వెర్రికోపం తలెత్తింది. మెస్సయ్య అన్నా ఓర్చుకోగలరు కాని, దేవదేవుని కుమాడనని అంటే సహించలేకపోయారు. ఇటువంటి మాటలే ఇంతకు ముందు ఇదే ఆలయములో యేసు చెప్పాడు.

మహా హేరోదు యేసు ఈ లోకములో జన్మించక ముందు పదిహేను సంవత్సరాలకు ముందు ఈ దేవాలయాన్ని సొలోమోను దేవాలయంలాగ కట్టనా రంభించాడు. హేరోదు చనిపోయి ముప్పై సంవత్సరాలైన ఇంకా ఈ ఆలయాన్ని అలంకరిస్తూ కడుతూనే ఉన్నాడు. అక్కడ రాళ్ళు గుట్టలు గుట్టలుగా పడిఉన్నాయి. అక్కడికి పరుగెత్తారు. యేసు దేవదూషం చేసాడు. కాబట్టి రాళ్ళు రువ్వి ఆయనను చంపాలనుకున్నారు "తలా ఒక రాయి, రెండు రాళ్ళు చేత పట్టుకొని" వచ్చారు. వాళ్ళు వచ్చిందాక ప్రభువు అలా నిలబడి చూస్తున్నాడు. యేసు వెళ్ళిపోయి ఉంటాడని వాళ్ళు భావించారు.

రాళ్ళు చేత పట్టుకొని వచ్చిన వారు నిశ్శబ్ధమై పోయారు. తర్వాత ఏమి చెయ్యాలో – వారి మెదడులు మొద్దుబారిపోయినట్లుగా అనిపించింది. ఆ నిశ్శబ్ధాన్ని చీల్చుకుంటూ – నేను నా తండ్రి చేయమన్న ఎన్నో మంచి పనులు మీకు చేసాను – వీటిలో దేన్ని చేసినందుకు మీరు

నన్ను కోట్టాలనుకుంటున్నారు. “అని ఆయన స్వరము ఖంగున మ్రోగింది” మంచి పనులు చేసిన వారిని రాళ్ళతో కొట్టడం న్యాయ సమ్మతము కాదు. ఇప్పుడు వారి చేతులలోని రాళ్ళ విషయమై ఇక్కడ కూడి ఉన్న ప్రజలందరికి వారు సంచేయిషి ఇవ్వవలసి ఉంది.

నువ్వు మంచిపనులు చేసినందుకు రాళ్ళు రువ్వటంలేదు కాని, నువ్వు దేవదూషణ చేస్తున్నందుకు, మనిషివైయుండి దేవుణ్ణి అంటున్నందుకు చంపదలచాము అని యూదులు అన్నారు. “వాళ్ళు ఆయనలో మనుషుని రూపమును మాత్రమే” చూడగలుగుతున్నారు.

యేసు శాంతముగా మీ ధర్మశాస్త్రంలలో “మీరు దేవుళ్ళని” దేవుడు అన్నట్లు వ్రాయబడి ఉంది. మీ ధర్మశాస్త్రం అబద్ధం చెప్పదు. దేవుడు తన సందేశం విన్న ప్రజలను దేవుళ్ళుగా అన్నాడు.

తండ్రి నన్ను ఎన్నుకొని తనకార్యం చేయటానికి ఈ ప్రపంచంలోనికి పంపాడు. “మరి నేను దేవుని కుమారుని అనటం ఆయనను దూషించటం ఎలా” అవుతుంది.

**(సశేషం)**






## ఎస్.యం.ఎస్.(వాయిస్/టెక్ట్స్) పరిచర్య



**ఎవరైనా ప్రతిరోజు దేవుని వాక్యము (టెక్ట్స్) ఉచితంగా పొందగోరినచో లేదా మీ ప్రియులకు పంప గోరినచో**

**9177265584 ( days )**

**నెంబరును సంప్రదించగలరు.**

ప్రతిరోజు ‘హన్నాకృప’ పాఠకులకు, శ్రేయోభి లాషులకు, మిత్రులకు దేవుని వాక్యము SMS చేయుటకు సహకారము అందించుచున్న వారందరికి వందనములు. ఈ పరిచర్య ద్వారా ఎంతోమంది ఆత్మీయ మేలులు పొందుచున్నందుకు దేవునికి స్తోత్రములు చెల్లించుచున్నాము.

# సాక్ష్యము

నా పేరు షేక్ మీరావలి. మాది గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, తక్కెళ్ళపాడు గ్రామము. నేను ముస్లిం ఆచార కుటుంబములో జన్మించాను. నా ఆచార విషయాలలో నేను బహు నిష్టగలవాడను. ఒకప్పుడు నేను యేసుక్రీస్తు దేవుడు కాదు అని వాదించినవాడను. నేను 1988 సంవత్సరములో క్రీస్తును నమ్ముకొనిన ఒక ముస్లిం యువతిని పెండ్లాడాను. ఆమెను చర్చీకి వెళ్ళకుండా ఆటంకపరిచే వాడను. అంతేకాక ఆమెను హించిచేవాడను, త్రాగివచ్చి కొట్టేవాడను. రికార్డు డ్యాన్సులు చేస్తూ పాప జీవితంలో మునిగి తేలుతూ ఉండే వాడను. నేను ఎక్కువగా నా స్నేహితులతో కలిసి బార్‌లలో త్రాగుతూ ఉండేవాడను.

ఒకసారి నేను నా భార్య చర్చిలో ఉండాగా చర్చిలోనికి వెళ్ళేసరికి అక్కడ అందరూ "హల్లెలూయా" అని అంటున్నారు. ఏమిటి వీరందరూ పిచ్చోళ్ళ అని అనుకున్నాను. కాని ఇప్పుడు నేను "హల్లెలూయా" అనే మాటను అనుక్షణం చెబుతు దేవున్ని మహిమ పరచుచున్నాను. నా భార్య యేసుక్రీస్తు గురించి, ఆయన రక్షణను గూర్చి నాకు చెపుతున్నప్పుడు నేను వినేవాడను కాను. తరువాత దేవుడు నన్ను పచ్చకామెర్ల వాధితో మొత్తాడు. నేను హాస్పిటల్‌కి వెళ్ళి డాక్టరుగారికి చూపించి నప్పుడు పచ్చకామెర్లు ముదిరి పోయాయి. కనుక నీవు బ్రతకవు అని చెప్పారు. తర్వాత తల్లిదండ్రులు క్రీస్తును నమ్మినందుకు నా భార్యను బట్టి నా బంధుమిత్రులు, సమాజం అందరూ నన్ను వెలివేసి నాకు దూరమై పోయారు. అటువంటి పరిస్థితిలో నా భార్య నా కోసం కన్నీరు కారుస్తూ దేవునికి ప్రార్థించుచుండెది. నా భార్య నాకు కీర్తనలు 20 :1 వచనభాగాన్ని "ఆపత్కాలమందు యెహోవా నీకు ఉత్తరమిచ్చును గాక, యాకోబు దేవుని నామము నన్ను ఉద్ధరించును గాక!" అను వాక్యంతో నన్ను బలపరచినది.

ఆ రోజున ఇద్దరము కలిసి ప్రార్ధన చేసుకున్నాము. ఆ రాత్రి నాకు కలలో విగ్రహాల ఫోటోలు కనిపించాయి. ఛీ!ఛీ ఈ విగ్రహాలు నా జీవితంలో శాంతి, సమాధానం లేకుండా చేశాయి. ఆపదలో కూడా నన్ను ఆదుకోలేదు ఇవి అని అనుకొనుచుండగా ఒక గది కనబడింది. గదిలో తలుపులు వేయబడి యుండగానే "యేసుప్రభువు నా దగ్గరకు వచ్చి నా కుమారుడా!" అని పిలిచాడు. నేను ఆయన పాదాలపై పడ్డాను. తండ్రి నా తలమీద చేతులు ఉంచి ప్రార్ధన చేశాడు. ఆ దినమే నాకు స్వస్థత కలిగింది. తరువాత నేను చర్చీకి వెళ్ళనారంభించాను. తరువాత వాక్యం వింటూ మారు మనస్సు పొందాను. జనవరి 2, 1993న నీటి మూలముగా బాప్తీస్మం పొందాను. తరువాత జనవరి 20,23 తేదిలలో ఉపవాస కూడికల్లో నేను ఆయన పరిశుద్ధాత్మ అభిషేకం పొందాను. అన్ని భాషలతో, దర్శన వరములతో దేవుడు నన్ను నింపాడు.

దేవుడు రెండుసార్లు తన స్వరం ద్వారా నన్ను పిలిచి, సర్వ సృష్టికి సువార్త ప్రకటించమని చెప్పాడు. కాని నేను లోబడలేదు. తరువాత రెండు సంవత్సరాల నుండి దేవుని సేవ చేస్తున్నాను. దేవునికి స్తోత్రము కలుగును గాక!

**(సమాప్తం)**

North East West South వార్తలు

# హిందుత్వ సంస్థలపై కేసులు ఉపసంహరించిన కర్ణాటక ప్రభుత్వం

కర్ణాటక : రాష్ట్రంలోని పలు మత, రాజకీయకలహాలతో సంబంధాలు ఉన్నాయన్న ఆరోపనలు, రుజువులు ఎదుర్కొంటున్న హిందూ జాగరణ వేదిక మరికొన్ని సంస్థలపై ఉన్న కేసులను ఉపసంహరించాలని కర్ణాటక సి. యం. శ్రీ బి. యస్. యాడ్యూరప్ప నిర్ణయించారు.

రాష్ట్రంలోని బెంగుళూరు, షిమోగ, ఉడిపి మరికొన్ని జిల్లాల్లో ఉన్న కేసులను ఉపసంహరించాలని సి.యం. నేతృత్వంలో జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో తీర్మానించారు.

2002, 2003 మరియు 2004 సంవత్సరాల్లో జరిగిన కొన్ని మత మరియు రాజకీయ అల్లర్లలో కొన్ని హిందూ సంస్థల ప్రమేయం ఉన్నదని గుర్తించిన అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కేసులను నమోదు చేసింది. ఇప్పటి బి.జె.పి. ప్రభుత్వం వీరి వలన ప్రభుత్వానికి నష్టం కలుగలేదని కేసులు ఉపసంహరించుచున్నది. ఈ సంస్థల మీదే కాకుండా ఈ సంస్థ సభ్యుల మీద ఉన్న కేసులను కూడ ఉపసంహరించుకున్నారు.

# కర్ణాటకలో అనాధ శరణాలయం మూసివేత

**గడజెర, ఉత్తర కన్నడ :** కర్ణాటక ఉత్తర భాగంలోని కర్వార్ జిల్లా , హల్లియాల్ తాలూకా, గడజెర ప్రాంతంలోని స్ట్రింగ్ ఆఫ్ హోప్ అనాధశరణాలయం మరియు ఒకేషనల్ ఆర్ట్ ట్రైనింగ్ సెంటర్ పై కొంతమంది హిందుత్వ సంస్థలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు మూసివేయించారు.

నాలుగు సంవత్సరాల క్రితం ఉగాండా మరియు కెన్యా దేశాలకు చెందిన బాస్కో మరియు నికోదెమస్ నానో వ్యాసో అనే వారు ఈ సంస్థను స్థాపించి ఎల్.కె.జి. నుండి నాల్గవతరగతి వరకు విద్యను, తర్ఫీదును ఉచితంగా అందించసాగారు. ఈ శరణాలయంలో 61మంది సిద్ధి తెగవారు, ఎక్కువగా హైందవ పిల్లలు చదువుకోసాగారు.

జూన్ 16, 2010 బుధవారం డిప్యూటీ కమీషనర్ శ్రీ యం.ఆర్.రవి హాస్టలును పరిశీలించి మూసివేయించాలని స్థానిక అధికారులను ఆదేశించారు. తహసిల్దార్ శ్రీ అజీజ్ దేశాయ్, విద్యాశాఖాధికారి శ్రీ ఉదయనాయక్ , సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఉమేష్ షెట్టి తదితరులు దగ్గరుండి మూసివేయించారు. అయితే తమ పిల్లలు, పేదవారు అక్కడ లబ్దిదారులెవరిని మతమార్పిడులకు ప్రోత్సహించలేదని స్థానికులు చెప్పటం కర్ణాటకలో క్రైస్తవులపై దాడులు పలుకోణాల్లో జరుగుతున్నాయి అనుటకు నిదర్శనంగా ఉంది.